ఎడ్‌సెట్ అడ్మిషన్‌కు నేటి వరకు అవకాశం

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: ఎడ్‌సెట్ 2022 అడ్మిషన్‌కు ఈ నెల 23వ తేది వరకు కళాశాలలను ఎంపిక చేసుకోవడానికి అవకాశం ఉందని ఏఎల్ కళాశాల ప్రిన్సిపాల్, డీన్ ఫ్యాకల్టీ ఆఫ్ ఎడ్యుకేషన్ ఏఎన్‌యూ డాక్టర్ మాదాసు ఎస్తేరు సునీల తెలిపారు. ఈ కౌన్సిలింగ్‌లో ఏఎల్ కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ గుంటూరు(ఎయిడెడ్) కాలేజీకి సంబంధించిన కాలేజ్ కోడ్ 'ఏఎల్‌సీజీ'గా ఉంటుందని, ఎడ్‌సెట్‌లో అర్హత పొంది తమ కళాశాలలో చేరదలచుకున్న వారు 'ఏఎల్‌సీజీ'ను ఎంచుకోవాలని కోరారు. గతంలో ఇతర కళాశాలలను ఎంపిక చేసుకున్న వారు ఈ నెల 24న మరలా ఎంపిక చేసుకోవడానికి అవకాశం కల్పించినట్లు తెలిపారు.

కమ్యూనిటీ హాలుకు వంట సామాగ్రి అందజేత

విశాలాంధ్ర-తాడేపల్లి : ఇప్పటం గ్రామంలో డాక్టర్ వైస్సార్ కమ్యూనిటీ హాల్‌కు గ్రామస్తులు వంట సామాగ్రి, ఏసీలు బహూకరించారని వైసీపీ తాడేపల్లి మండల యువజన విభాగ అధ్యక్షులు మున్నంగి వివేకానంద రెడ్డి బుధవారం తెలిపారు. ఈ ఫంక్షన్ హాల్‌లో సుమారు 11 లక్షల రూపాయల విలువ గల 8 ఏసీలు, వెయ్యి మందికి సరిపడా వంట చేసుకోవడానికి సప్తె సామగ్రి, భోజనశాల నందు స్టీల్ బల్లలు, కుర్చీలు మొదలగునవి గ్రామస్తులు సమకూర్చి అధికారులకు అప్పగించారని అన్నారు.

మాతృభాషపై అవగాహన పెంచుకోవాలి

విశాలాంధ్ర-తెనాలి : తెలుగు ప్రజల్లో, ప్రభుత్వాల్లో మాతృభాషపై అవగాహన పెంచుకోవాలని తెలుగు భాషోద్యమ సమాఖ్య గుంటూరు జిల్లా నిర్వాహకులు మాతృభాషా దినోత్సవాన్ని పురస్కరించుకొని తెనాలి కుమార్ పంప్స్ కాలనీలోని శ్రీసరస్వతి శిశుమందిర్ విద్యాలయంలో జరిగిన మాతృభాషా దినోత్సవ వేడుకల్లో అధ్యక్షత వహించిన లక్ష్మణ బాబు ప్రసంగించారు. ఆయన తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ విద్యార్థులకు, ఆచార్యులకు, విచ్చేసిన ప్రజానీకానికి అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవ ప్రాధాన్యతను వివరించారు. నేడు ప్రపంచ వ్యాప్తంగా ఎవరికి వారు మాతృభాషాదినోత్సవాన్ని జరుపుకొంటున్నా రని వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానాచార్యులు రాజేంద్ర కుమార్, కొడూరు ఉమాదేవి, డి.నరసింహారావు, యక్కల శ్రీమన్నారాయణ పాల్గొన్నారు.

అర్థిక అక్షరాస్యత, డిజిటల్ బ్యాంకింగ్‌పై అవగాహన

విశాలాంధ్ర-తెనాలి : స్థానిక బోస్‌రోడ్డులోని గుంటూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంకు జిడిసిసి బ్యాంక్ వారి ఆధ్వర్యంలో అర్థిక అక్షరాస్యత, డిజిటల్ బ్యాంకింగ్ అవగాహన కార్యక్రమం బుధవారం జరిగింది. నాబార్డు వారి సౌజన్యంతో వీధినాటకాల ద్వారా అర్థిక అక్షరాస్యత కార్యక్రమం నిర్వహించారు. సీనియర్ బ్యాంకు మేనేజర్స్ డి.శ్రీనివాసు, యం.గౌరిశంకర్ మాట్లాడుతూ కొ-ఆపరేటివ్ బ్యాంకు నందు సహకార సంఘాల ద్వారా 1ఎకరాకు వడ్డీ రుణాలు మంజూరు చేస్తారన్నారు. డిపాజిట్లపై అన్ని వాణిజ్య బ్యాంకుల కన్నా ఎక్కువ వడ్డీరేటు ఇస్తారని, స్వయం సహాయక సంఘాలకు తక్కువ వడ్డీకే 20 లక్షలు వరకు రుణాలు మంజూరు చేస్తారని చెప్పారు.

సీఎం పర్యటన ఏర్పాట్ల పరిశీలన

విశాలాంధ్ర-తెనాలి : ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఈ నెల 27వ తేదీన తెనాలి నియోజక వర్గ అగ్రికల్చర్ మార్కెట్ యార్డులో జరగనున్న రైతులకు ఇన్‌పుట్ సబ్సిడి కార్యక్రమానికి విచ్చేయనున్నట్లు అధికారులు తెలియజేశారు. ఈ సందర్భంగా మార్కెట్ యార్డులోని హెలిప్యాడ్, సభాప్రాంగణము, పార్కింగ్ తదితర ఏర్పాట్లను గుంటూరు జిల్లా ఎస్పి, తెనాలి శాసనసభ్యులు అన్నాబత్తుని శివకుమార్, అధికారులతో పరిశీలించారు. ఏర్పాట్లను గురించి అధికారులకు దిశనిర్దేశించారు.

వైసీపీవి దిగజారుడు రాజకీయాలు

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: వైసీపీ ప్రభుత్వం రాను రాను దిగజారుడు రాజకీయాలు చేస్తుందని, గన్నవరం నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఎవరూ లేని సమయంలో పార్టీ కార్యాలయం పైన, పార్టీ నాయకుడి ఇంటి పైన వైసీపీ గుండాలు దాడులు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని టీడీపీ రాష్ట్ర బిసి విభాగం అధికార ప్రతినిధి ఉప్పుటూరి పేరయ్య అన్నారు. బుధవారం జిల్లా పార్టీ కార్యాలయంలో మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే వల్లభనేని వంశీకి , గుడివాడ ఎమ్మెల్యే కొడాలి నానికి రాజకీయ బిక్ష పెట్టింది తెలుగుదేశం పార్టీ అని, అటువంటి పార్టీ కార్యాలయంపై దాడులు చేపించిన వంశీకి రానున్న రోజుల్లో ప్రజలు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. జిల్లా ఉపాధ్యక్షుడు అడకా శ్రీనివాసరావు తదితరులు మాట్లాడారు.

దస్తావేజులు పోయినవి

పొన్నూరు టౌన్, డోర్ నెం. 15-10-8 నివాసి షేక్ రహీమా బి (సెల్ : 7799699999) పేరిటకు రిజిస్టర్ కాబడిన విక్రయ దస్తావేజు నెంబర్ 5745 - 2008 సకు లింకు దస్తావేజు అనగా 1150 / 1951 వెంకట లక్ష్మీనరసింహారావు 1157 / 1951 ఏటుకూరి వెంకట లక్ష్మీనరసింహారావు & 479 / 1957 తోటకూర చలపతిరావు గల దస్తావేజు ఒరిజినల్స్ ది.01-02-2023 నా పొన్నూరులో జిరాక్స్ తీయించుట కొరకు నేను తీసుకుని వెళుతుండగా పోయినవి సదరు ఎవరికైనా దొరికిన యెడల పై చిరునామాకు తెలియపరచగలరు.

వేలం ప్రకటన

మహారాజశ్రీ తెనాలి ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో
E.P No. 56 / 2020 in O.S No.39 / 2018
Between:
Mohammad Farjana ... DHR
Vs
Sk. Khairunnisa Bi ... JDR

ఈ దిగువ తెలియపరచిన జె.డి.ఆర్. తాలూకు షెడ్యూలు దాఖల అస్తిని పై కోర్టువారు ది.28-02-2023న ఉ॥గం॥10-30ని॥లకు, పైకోర్టులో బహిరంగ వేలము వేయుదురు. వలయు వారు పాట పాడుకొనవచ్చును.

షెడ్యూలు: గుంటూరు డి॥, తెనాలి సబ్.డి॥, తేలప్రోలు గ్రామ పంచాయితీ ఏరియా, కొలవరం గ్రామం డి.నెం.827/1 య.0-81సెంట్లలోని 96చ॥గ॥లలో 48.14చ॥గ॥ల స్థలము అందులో ఆర్.సి.సి. దాబా ఇల్లు, డోర్.నెం.17-124కు హద్దులు.తూర్పు:షేక్ ఇబ్రహీం అస్తి, దక్షిణం: అబ్దుల్ నబి మరియు వగైరాల అస్తి, పడమర: షేక్ కరిముల్లా మరియు వగైరాల అస్తి,ఉత్తరం: షేక్ రమీజాన్ అస్తి, తిరిగి పడమర: షేక్ రమీజాన్ అస్తి, తిరిగి ఉత్తరం: జె.డ్.పి. రోడ్డు. ఈ హద్దుల మధ్య చ॥గ॥48.14ల స్థలము అందులో డోర్.నెం.17-124 డోర్ నెంబరు గల అర్.సి.సి.ఇల్లు ఇ.పి. దాఖలా ఎట్టి అన్యాక్రాంతములు లేవు. ఇ.పి. షెడ్యూలు అస్థి ఈ నెంబరు జె.డి.ఆర్. యొక్క సర్వ సంపూర్ణ స్వాధీన హక్కు భుక్తములు గల అస్తి అయి వున్నది.
డి.హెచ్.ఆర్. విలువ: రూ. 6,00,000/-
అమీనా విలువ : రూ.7,76,000/-
వేలం వాయిదా తేది: 28-02-2023
ఫర్‌దర్ హియరింగ్ తేది: 07-03-2023
(శ్రీకోర్టువారి ఉత్తర్వులతో)

యస్. రామారావు, ఎ. కాశీ విశ్వనాథరాజు
అడ్వకేట్స్, తెనాలి.

జిల్లాలో 166 మందికి లా నేస్తం: కలెక్టర్

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: జిల్లాలో వైఎస్సార్ లా నేస్తం ద్వారా అర్హత పొందిన 166 మంది జూనియర్ న్యాయవాదుల ఖాతాలకు నేరుగా జమ చేస్తామని కలెక్టర్ వేణుగోపాల రెడ్డి తెలిపారు. బుధవారం తాడేపల్లిలోని ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం నుంచి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి వైఎస్సార్ లా నేస్తం ద్వారా జూనియర్ న్యాయవాదులకు ఆర్థిక సహాయం అందించే కార్యక్రమంను వర్చువల్‌గా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రారంభించారు. ఈ కాన్ఫరెన్స్‌లో గుంటూరు కలెక్టరేట్ నుంచి వీసీ సమావేశ మందిరం నుంచి కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి, జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ కత్తెర హెనీ క్రిస్టీనా, శాసనమండలి సభ్యులు, ప్రభుత్వ విప్ డొక్కా మాణిక్య వరప్రసాదు, శాసనమండలి సభ్యులు మురుగుడు హనుమంతరావు, మేయరు కావటి శివ నాగ మనోహర నాయుడు, శాసనసభ్యులు మద్దాళి గిరిధర్, కిలారి వెంకట రోశయ్య, డా. ఉండవల్లి శ్రీదేవి, సంయుక్త కలెక్టర్ జి.రాజకుమారి, గ్రంథాలయ పరిషత్ చైర్మన్ మందపాటి శేషగిరిరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ న్యాయవాద వృత్తిలో స్థిరపడాలనుకునే జూనియర్ న్యాయవాదులకు లా నేస్తం ద్వారా ఆర్థిక సహాయం అందిస్తు న్యాయవాదులను ఆదుకుంటున్నారని అన్నారు. జిల్లాలో అర్హత పొందిన న్యాయవాదులకు సంబంధించిన చెక్కును లబ్దిదారులకు అందించారు. సమావేశంలో డీఆర్వో చంద్రశేఖరరావు, జిల్లా సాంఘీక సంక్షేమ శాఖ ఉప సంచాలకులు మధుసూదనరావు, జిల్లా ప్రజా పరిషత్ సీఈవో మోహనరావు, తదితరులు పాల్గొన్నారు.

నగర సమగ్రాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి: ఎమ్మెల్సీ

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : గుంటూరు నగర సమగ్రాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించినట్లు శాసన మండలి సభ్యులు, పార్టీ కేంద్ర కార్యాలయ పర్యవేక్షకులు లేళ్ళ అప్పిరెడ్డి చెప్పారు. అందులో భాగంగా నగరంలోని అన్ని ప్రాంతాలతో పాటు ప్రధానంగా చెన్నై, హైదరాబాద్ మహా నగరాల నుంచి గుంటూరు నగరంలోకి ప్రవేశించే చుట్టుగుంట జంక్షన్‌ను రాష్ట్రానికే ఒక రోల్ మోడల్‌లా సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దాలని సంకల్పించినట్లు ఆయన ప్రకటించారు. చుట్టుగుంట పార్కు, జంక్షన్ నిర్మాణ పనులకు అధికారులు, ప్రజా ప్రతినిధులు, పార్టీ నేతలతో కలిసి బుధవారం ఆయన శంఖుస్థాపన చేశారు. అనంతరం మాట్లాడుతూ గుంటూరు నగరానికి ప్రవేశ ద్వారాలలో ఒకటైన చుట్టుగుంట జంక్షన్ ఎంతో కీలకమైన కూడలిగా పేర్కొన్నారు. నగర మేయర్ కావటి మనోహర్ నాయుడు మాట్లాడుతూ అభివృద్ధి పనుల అమలులో నగరం రాష్ట్రం లోనే బెస్ట్ అని, నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని డివిజన్లలో జరిగిన, జరుగుతున్న కోట్లాది రూపాయల విలువైన పనులే అందుకు నిదర్శనమని తెలిపారు. ఎమ్మెల్యే మద్దాళి గిరి మాట్లాడుతూ గుంటూరు పశ్చిమ నియోజకవర్గం ప్రగతిపథంలో పరుగులు పెడుతుందన్నారు. మిర్చి యార్డు చైర్మన్ చంద్రగిరి ఏసురత్నం మాట్లాడుతూ ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధి పనులు, సుందరీకరణ పనులు పూర్తయిన తర్వాత గుంటూరు రూపురేఖలు సమూలంగా మారిపోతాయని పేర్కొన్నారు. నగర కమిషనర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ చుట్టగుంట పార్కుతో పాటు జంక్షన్‌ను ప్రజాప్రతినిధుల ఆకాంక్షలకు అనుగుణంగా సుందర ఆకృతిలో తీర్చిదిద్దేందుకు అవసరమైన డిజైన్లు సిద్ధం చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ షేక్ సజీల, కార్పొరేటర్లు అడకా పద్మావతి, షేక్ రోషన్, అచ్చాల వెంకట రెడ్డి, కాంద్రగుంట గురవయ్య, అందుగుల సంతోష్, మోతుకూరి వెంకటరత్నం, నగరపాలకసంస్థ ఎస్ఈ భాస్కర్, ఈఈ. సుందర్రామిరెడ్డి, డిఈఈ. రమేష్ బాబు, ఏఈ నాగవేణి, కన్సల్టెంట్ సూరజ్ తదితరులు పాల్గొన్నారు.

నేడు చంద్రబాబు సమక్షంలో టీడీపీలోకి 'కన్నా'

విశాలాంధ్ర-గుంటూరు: మాజీ మంత్రి, ఇటీవల బీజేపీకి రాజీనామ చేసిన కన్నా లక్ష్మీనారాయణ గురువారం టీడీపీ అధి నేత చంద్రబాబు సమక్షంలో మంగళగి రిలోని టీడీపీ పార్టీ కేంద్ర కార్యాల యంలో పార్టీలో చేరనున్నారు. తన అనుచరులతో పలుమార్లు సమావేశాలు నిర్వహించి, వారి అలోచనలు, అభిప్రాయాలు సేకరించిన కన్నా లక్ష్మీనారాయణ గుంటూరు నుంచి ఆయన భారీ ర్యాలీతో పార్టీ కార్యాలయానికి చేరుకోనున్నారు. చంద్రబాబు నాయకత్వంలోనే రాష్ట్రాభివృద్ధి జరుగుతుం దని, అమరావతి రాజధాని నిర్మాణం కావాలన్నా ఆయన సారథ్యంలోనే సాధ్యమవుతుం దని ఆయన అనుచరులు ఇటీవల సమావేశంలో ఏకగ్రీవంగా అభిప్రాయపడ్డారు. వారి అభిప్రాయాలకు అనుగుణంగా టీడీపీలో చేరాలని కన్నా నిర్ణయం తీసుకున్నారు.

కీలక నేతగా ఎదిగిన విధానం ...

2014లో ఆయన కాంగ్రెస్‌ను వీడి భారతీయ జనతా పార్టీలో చేరారు. లక్ష్మీ నారాయణ 1989 నుంచి 2009 వరకు వరుసగా ఐదు అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించారు. 2004-2009లో దివంగత ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి మంత్రి వర్గంలో సహకారం, రవాణా విభాగాలలో కేబినెట్ మంత్రిగా కొనసాగాడు. ఎన్.కిరణ్ కుమార్ రెడ్డి ప్రభుత్వంలో ఆయన వ్యవసాయం, వ్యవసాయ సాంకేతికత, గృహ నిర్మాణ శాఖా మంత్రిగా చేశారు. అంతకుముందు కె.రోశయ్య ప్రభుత్వంలోనూ భారీ పరిశ్రమలు, ఆహారశుద్ధి, వాణిజ్యం ఎగుమతుల ప్రోత్సాహక మంత్రిగా పని చేశారు. రాజకీయాల్లో తనదైన ముద్ర వేసుకున్న కన్నా చేరిక పట్ల టీడీపీ శ్రేణులు సైతం సానుకూలంగా ఉన్నారు. బీజేపీ రాష్ట్ర నాయకత్వం పట్ల తీవ్ర అసంతృప్తితో ఉన్న ఇటీవల కాషాయం పార్టీకి గుడ్‌బై చెప్పిన విషయం విదితమే. కన్నా చేరికతో ప్రస్తుత పరిస్థితుల్లో టీడీపీ మరింతగా బలోపేతం అవుతుందని టీడీపీ నాయకులు భావిస్తున్నారు.

కోవెలమూడి ఆధ్వర్యంలో టీడీపీలోకి పలువురు చేరిక

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: నగరపాలక సంస్థ 24వ డివిజన్ నుండి ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేసి అత్యధిక ఓట్లు సాధించిన మైనారిటీ నాయకులు షేక్ గౌస్ తన అనుచరులతో కలిసి జిల్లా టీడీపీ కార్యాలయంలో పశ్చిమ నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి కోవెలమూడి రవీంద్ర(నాని) సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్బంగా నాని మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్ రెడ్డి సాగిస్తున్న ప్రజా వ్యతిరేక పాలనను సాగనింపేందుకు అన్ని వర్గాల ప్రజలు తెలుగుదేశం వైపు చూస్తున్నారని, ముఖ్యంగా మైనారిటీ, ఎస్సి, ఎస్టి, బీసీ వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్తున్నారని, చంద్రబాబు వస్తేనే రాష్ట్రం అన్ని విధాలా అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో 24వ డివిజన్ అధ్యక్షులు శ్రీ రామ్ రాజీవ్ ఆనంద్, అడక శ్రీను, హనీఫ్, కాలేషా, మునీర్, రహీం, ఆషిక్, సరేంద్ర, చాంద్ బాషా, శ్రీను, కరీముల్లా, దారియావలి, కోటిరెడ్డి తదితర నాయకులు, కార్యకర్తలు టీడీపీలో చేరారు. జిల్లా పార్టీ కార్యాలయంలో పశ్చిమ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించి, స్వాతంత్ర సమరయోధులు మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ వర్ధంతి సందర్బంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

విద్యలో సమూల మార్పులు తెచ్చిన ఘనత ఆజాద్‌దే

విశాలాంధ్ర-పొన్నూరు : విద్యాపరంగా దేశంలో సమూలమైన మార్పులు తెచ్చిన ఘనత మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్‌కే దక్కిందని ముస్లిం యునైటెడ్ ఫ్రెండ్ నాయకులు ప్రశంసించారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ వర్ధంతి కార్యక్రమం ముస్లిం యునైటెడ్ ఫ్రంట్ ఆధ్వర్యంలో పొన్నూరు పట్టణంలోని ముస్లిం షాది ఖానా ఆవరణలో బుధవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలు వేసి ఘన నివాళులర్పించారు. ఆజాద్ గురించి ముస్లిం యునైటెడ్ ఫ్రంట్ నాయకులు మాట్లాడుతూ భారతదేశ స్వతంత్ర ఉద్యమంలో అనేక పోరాటాలు చేసిన ఆయన కృషిని, త్యాగాలను మరువలేమని, భారతదేశ మొట్టమొదటి విద్యాశాఖ మంత్రిగా విద్యా వ్యాప్తి కోసం ఆయన చేసిన కృషి ఫలితంగానే ప్రస్తుతం భారతదేశంలో విద్యార్థులు అన్ని రంగాలలో రాణిస్తున్నారన్నారు. కార్యక్రమంలో ముస్లిం యునైటెడ్ ఫ్రంట్ నాయకులు, మాజీ కో-ఆప్షన్ సభ్యులు కరిముల్లా, పఠాన్ ఫైరోజ్ ఖాన్, సయ్యద్ ఇస్మాయిల్, మౌలానా అల్తాఫ్ రెహమాన్ మురాది, మెమన్ భాష, షేక్ మోహిద్దీన్, షేక్ రఫీ, సయ్యద్ జాఫర్ తదితరులు పాల్గొన్నారు.

సామాజిక విప్లవ ప్రదాత వైఎస్ జగన్

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : దేశంలో మరెక్కడా లేని విధంగా రాష్ట్రంలో సామాజిక విప్లవానికి నాంధి పలికిన ప్రధాత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖా మంత్రి డాక్టర్ మేరుగు నాగార్జున పిలుపునిచ్చారు. బృందావన్‌గార్డెన్స్‌లోని ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి క్యాంపు కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రి మాట్లాడుతూ విప్లవాత్మకమైన సంస్కరణలతో చరిత్ర పుటల్లో సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ సరికొత్త అధ్యాయానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ శ్రీకారం చుట్టారని చెప్పారు. ఇప్పటికే ఎంపీపీలు, మున్సిపల్ చైర్మన్లు, మేయర్లు, జడ్పీ చైర్మన్లు, ఎమ్మెల్యేలు, మంత్రులు, ఉప ముఖ్యమంత్రి పదవుల్లో సింహ భాగం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకే కేటాయించిన సీఎం జగన్ తాజాగా ప్రకటించిన 18 మంది ఎమ్మెల్సీల జాబితాలో 14 స్థానాలను ఆయా వర్గాలకే కట్టబెట్టడమనేది దేశ రాజకీయాల్లోనే ఓ కొత్త చరిత్రగా అభివర్ణించారు. శాసనమండలి సభ్యులు అప్పిరెడ్డి మాట్లాడుతూ వైఎస్ జగన్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తొలి రోజు నుంచే రాష్ట్రంలో పేదరిక నిర్మూలనకు నడుం బిగించినట్లు చెప్పారు. జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ హెనీ క్రిస్టీనా మాట్లాడుతూ అంబేద్కర్ వంటి మహనీయుల భావజాలంతో ముందుకు సాగే ముఖ్యమంత్రి వైయస్ జగన్ అని కొనియాడారు. నగర మేయర్ కావటి మనోహర్‌నాయుడు మాట్లాడుతూ రాష్ట్రంలో నూతన ఒరవడికి ముఖ్యమంత్రి వైయస్ జగన్ నాంధీ పలికినట్లు చెప్పారు. శాసనసభ్యులు మద్దాళి గిరి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో సామాజిక న్యాయం మచ్చుకైనా కానరాదని ఆరోపించారు. ఈ సమావేశంలో డిప్యూటీ మేయర్ షేక్ సజీల, రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ అధ్యక్షుడు మందపాటి శేషగిరిరావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బత్తుల దేవానంద్, కార్పొరేటర్లు ఈచంపాటి వెంకటకృష్ణ(ఆచారి), షేక్ రోషన్, అందుగుల సంతోష్, బోడపాటి కిషోర్, బూసి రాజలత, గీతామందిరం చైర్మన్ వెలుగూరి రత్నప్రసాద్, గనిక జాన్సీ, కొరిటిపాటి ప్రేమ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పద్మశాలీలకు 12 అసెంబ్లీ స్థానాలు కేటాయించాలి

విశాలాంధ్ర-మంగళగిరి : 2024 అసెంబ్లీ ఎన్నికల్లో ప్రతి ఒక్క రాజకీయ పార్టీ పద్మశాలీయులకు 12అసెంబ్లీ స్థానాలను కేటాయించాలని, లేకుంటే పద్మశాలీ యుల అభ్యర్థులను ఇండిపెండెంట్ అభ్యర్థులుగా బరిలో దించుతామని పద్మ శాలీయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జగ్గారపు శ్రీనివాసరావు అన్నారు. బుధవారం నగరంలోని ఐబీఎన్ భవన్ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని 26 నియోజకవర్గాల్లో పద్మశాలీయ సామాజిక వర్గానికి చెందిన వారు గెలుపోటములు శాసించే స్థాయిలో ఉన్నారని, అటువంటి పద్మశాలీలకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించకపోవడం బాధాకరమన్నారు. పద్మశాలీయ సామాజిక వర్గం నుంచి కేవలం ఒకే ఒక్క ఎమ్మెల్సీ మాత్రమే ఉన్నారని, మరో ఎమ్మెల్సీ పదవిని కేటాయించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తాజాగా కేటాయించిన ఎమ్మెల్సీ స్థానాల్లో పోతుల సునీతకు మరోమారు అవకాశం కల్పించారని, అయితే ఆమె పద్మశాలి కులస్తురాలిగా సీఎం జగన్ మోహన్‌రెడ్డి పేర్కొనడం ఎంతమాత్రం సమంజసం కాదన్నారు. 50శాతం ఓటు బ్యాంకు కలిగిన పద్మశాలీయులకు గతంలో ఒక్క ఎమ్మెల్యే సీటు కూడా కేటాయించకపోవడం బాధాకరమన్నారు. ఈ సమావేశంలో ఉపాధ్యక్షులు బండారు బెనర్జీ, ప్రధాన కార్యదర్శి అంజిబాబు, పూట్ల పాల శ్రీను పాల్గొన్నారు.

భూమి పూజలో పాల్గొన్న తోట చంద్రశేఖర్

విశాలాంధ్ర-తాడేపల్లి : ఉండవల్లి దేవుని మాన్యంలో మహా మృత్యుంజయ విశ్వశాంతి మహాయాగం భూమి పూజ కార్యక్రమంలో బుధవారం బీఆర్ఎస్ పార్టీ ఏపీ అధ్యక్షులు తోట చంద్ర శేఖర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేసీఆర్ పవన్ కళ్యాణ్‌కు వెయ్యి కోట్లు ఆఫర్ చేశారని చెప్తున్న వారి దిగజారుడుతనానికి అద్దం పడుతుందని, దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. రాష్ట్ర పాలకుల నిర్లక్ష్యం వల్ల గత నాలుగు సంవత్సరాలుగా రాష్ట్రంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదన్నారు. దేశంలో బీజేపీకి ప్రత్యామ్నాయం బీఆర్ఎస్ పార్టీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాపు కార్పొరేషన్ చైర్మన్ అడపా శేషగిరి తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర గుంటూరు జిల్లా

పైప్ లైన్ పనుల పరిశీలన

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: సంజీవయ్య నగర్ రైల్వే క్రాసింగ్ గేటు వద్ద, అరండల్ పేట హెచ్.ఎల్.ఆర్. వద్ద జరుగుతున్న ఇంటర్ కనెక్షన్ పనులను నగర కమిషనర్ కీర్తి చేకూరి బుధవారం తనిఖీ చేసి, పనుల వేగవంతంపై తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పైప్ లైన్ అనుసంధాన పనులు యుద్ధ ప్రాతిపదికన జరగాలని, ఇంజినీరింగ్ అధికారులు పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తూ, పనుల ప్రాంతంలోనే అందుబాటులో ఉండాలని ఆదేశించారు. అనుసంధాన, లీకుల మరమత్తు పనులు నాణ్యతగా ఉండాలని, నిర్లక్ష్యంగా ఉంటే కాంట్రాక్టర్‌తో పాటు పర్యవేక్షణ అధికారులపైనా చర్యలు తప్పవని స్పష్టం చేశారు. పర్యటనలో ఎస్.ఈ. భాస్కర్, ఈ.ఈ.లు శాంతిరాజు, సుందర్రామిరెడ్డి, డి.ఈ.ఈ.లు శ్రీనివాసరెడ్డి, మహ్మద్ రఫిక్, ఏ.ఈ.లు సేతుబాబు, సునీల్ కుమార్, సచివాలయ ఎమినిటి కార్యదర్శులు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహానికి భూమి పూజ

విశాలాంధ్ర-తాడికొండ: నియోజకవర్గ కేంద్రమైన తాడికొండ పోలీస్ స్టేషన్ వద్ద బుధవారం నియోజవర్గ సమన్వయకర్త కత్తెర సురేష్ కుమార్ అంబేద్కర్ విగ్రహ నిర్మాణానికి భూమి పూజ చేశారు. అనంతరం గాంధీ పార్క్‌లో ఏర్పాటుచేసిన సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పలు అభివృద్ధి సంక్షేమ పథకాల గురించి వివరించారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పారదర్శక పాలన అందిస్తున్నారని కొనియాడారు. ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికలలో బీసీ, ఎస్సీ, ఎస్టీ , మైనారిటీ వర్గాలకు అధిక ప్రాధాన్యత ఇచ్చినట్లు గుర్తు చేశారు. గత టిడిపి ప్రభుత్వం అణగారిన వర్గాల అభివృద్ధిని విస్మరించిందని దుయ్యపట్టారు. పని చేసే ప్రభుత్వానికి పట్టం కట్టాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు కొమ్మినేని రామచంద్ర రావు, బండ్ల పున్నారావు, బి వెంకటేశ్వర రెడ్డి, అవుతు శ్రీనివాసరెడ్డి, తాళ్ల శివ నాగరాజు, సర్పంచ్ తోకల సరోజినీ నరసింహారావు, ఎండి జక్రియ, షేక్ మొయినుద్దీన్, ఉండవల్లి నరసింహారావు, మాదాసు యేసురత్నం పాల్గొన్నారు.

మత్తు పదార్థాల వినియోగంపై అవగాహన

విశాలాంధ్ర-తాడేపల్లి: నవజీవన్ బాల భవన్ వారి ఆధ్వర్యంలో తాడేపల్లి మండలం పెనుమాక గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మత్తు పదార్థాల దుర్వినియోగంపై అవగాహనా కార్యక్రమాన్ని స్క్రీన్ ప్రొజెక్టర్ బుధవారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం మేనేజర్ గోళ్ళమూడి శేఖర్ బాబు మాట్లాడుతూ మత్తు పదార్థాలు వలన జరిగే అనర్థాలను వివరించారు. మత్తుకు బానిసలైన వారిని కూడా డీ-ఎడిక్షన్ చికిత్స ద్వారా సాధారణ స్థితికి తీసుకొనిరావచ్చని, ఈ చికిత్స అందించేందుకు 'నవజీవన్ బాల భవన్ సంస్థ వారు నూజివీడులో బోస్కో డీ-ఎడిక్షన్ సెంటర్ ఏర్పాటు చేసిందని ఈ లాంటి సమస్యలతో ఉన్న విద్యా ర్థులకు, యువతకు విజయవాడ పెజ్జోనిపేటలో ఏర్పాటు చేసిన 'నీతోడు మానసిక వికాస కేంద్రాన్ని' ఉచితంగా సంప్రదించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో జోనల్ కోఆర్డినేటర్ బి.రమేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి.పూర్ణ చంద్ర శేఖర్ రావు, ఉపాధ్యాయులు ఎన్.శ్రీదేవి, కె.కృష్ణ ప్రియా, ఎన్. హరికృష్ణ, మురళి, విద్యార్థులు పాల్గొన్నారు.

సాహితీ సార్వభౌముడు నాగ భైరవ కోటేశ్వరరావు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : తెలుగు సాహిత్య రంగంలో దశాబ్దాల పాటు తన రచన వైభవంతో వెలుగొంది అనేకమంది శిష్యులను తమ సాటివారిగా తీర్చిదిద్దిన తెలుగు వినీలాకాశ సాహిత్య సార్వభౌముడు డాక్టర్ నాగ భైరవ కోటేశ్వరరావు అని అభ్యుదయ రచయితల సంఘం జాతీయ కార్యదర్శి పెనుగొండ లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. బుధవారం స్థానిక శ్రీ బృందావన్ గార్డెన్స్ శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం అన్నమయ్య కళావేదికపై జాతీయ కవి డాక్టర్ నాగ భైరవ కోటేశ్వరరావు కవితా వైభవం పేరుతో ఆయన స్మారక సాహిత్య పురస్కారాల సభ ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న లక్ష్మీనారాయణ మాట్లాడుతూ డాక్టర్ నాగ భైరవ రచనలు కాలాతీత కాంతి రేఖలని చెప్పారు. జాతీయత, ప్రాంతీయత, లౌకికవాదం, ప్రగతిశీలత అంతః సూత్రంగా ప్రత్యేకత కలిగి ఉన్నాయని కొనియాడారు. సాహితీవేత్తలు డివియం సత్యనారాయణ, అబ్దుల్ రజా హుస్సేన్‌లకు డాక్టర్ నాగ భైరవ సాహిత్య పురస్కారాలను అందజేశారు. ఏఎన్యూ విశ్రాంత రిజిస్ట్రర్ రావెల సాంబశివరావు, ప్రముఖ సాహితీ వేత్త గాదేపల్లి దివాకర్ దత్తు, మోదుగుల రవికృష్ణ, శేట్లం చంద్రమోహన్, డాక్టర్ నాగ భైరవ సాహితీ వైభవం ప్రస్థానాన్ని మననం చేసుకున్నారు. కార్యక్రమాన్ని కళారత్న డాక్టర్ భూసురుపల్లి వెంకటేశ్వర్లు సారథ్యం వహించగా దేవస్థానం పాలకమండలి ఉపాధ్యక్షులు లంక విజయ్‌బాబు, గాంధీ, పలువురు సాహితీవేత్తలు, డాక్టర్ నాగభైరవ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

డ్వాక్రా సంఘాలపై అక్రమ వసూళ్లు తగదు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : గ్రామాలలో డ్వాక్రా సంఘాలుపై ఆడిట్ నిర్వహిస్తూ వారి నుంచి సీఆర్‌పీలు ఆడిట్ ఫీజు వసూలు చేస్తున్నారని అంగన్‌వాడీ, డ్వాక్రా సాధికార సంస్థ పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి నవమి లాం ఆరోపించారు. ఈ మేరకు బుధవారం సమావేశమైన ఆమె మాట్లాడుతూ డ్వాక్రా సంఘాలలోని గ్రూపు సభ్యులందరూ ప్రతి నెల అప్పు చెల్లిస్తున్నారా? లేదా పొదుపు చేస్తున్నారా? లేదా గ్రామ సంఘాలలో ఉన్నటువంటి వెలుగు మిత్రులు ఆడిట్ నిర్వహించి ఎక్కడైనా ఏవిధమైన తప్పులు జరగకుండా చూడాల్సిన బాధ్యత వారిపై ఉందన్నారు. అయితే గత ప్రభుత్వంలో డ్వాక్రా సంఘాలలో సభ్యులు చేసుకున్న అప్పులు పొదుపుపై ప్రతి సంవత్సరం మార్చి 31వ తేదీన ఆడిట్ నిర్వహించి వారి వద్ద నుంచి ఎటువంటి రుసుములు వసూలు చేయకుండా గ్రామ ఐక్య సంఘంలోని డబ్బులను ఆర్థిక నిర్వహణ ఫీజులకు ఉపయోగించేవారని తెలిపారు. కానీ ఈ ప్రభుత్వం డ్వాక్రా సంఘాల్లోని సభ్యుల వద్ద నుంచి అక్రమ వసూలు చేస్తున్నారని దుయ్యబట్టారు. ఒక్కొక్క సంఘం నుంచి ఆడిట్ ఫీజు నిమిత్తం రూ.650వసూలు చేస్తున్నారని ఆరోపించారు.

ఈ తంతు రాష్ట్రంలోని జిల్లాల్లో జరుగుతుందని ఆవేదన వ్యక్తంచేశారు. మన రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఉందా? అనే అనుమానం కలుగుతుందన్నారు. ఎమ్మెల్యేను విమర్శించిన వారి ఇళ్ళపై ఈ ప్రభుత్వం దాడి చేస్తుందా? అని ప్రశ్నించారు. ఈ రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలన్నింటిని ప్రజలు చూస్తున్నారని, త్వరలో జరగబోయే 2024 ఎన్నికల్లో ఈ ప్రభుత్వం పతనమవ్వక తప్పదని హెచ్చరించారు.

చిరస్మరణీయుడు మిక్కిలినేని రాధాకృష్ణమూర్తి

విశాలాంధ్ర-తెనాలి : కళారంగానికి ఊపిరులూదిన నిస్వార్ధ కళాకారుడు అలుపెరుగని కళా పరిశోధకుడు, ప్రజానాట్యమండలిలో ప్రముఖులు, ప్రముఖ చలనచిత్ర నటుడు డాక్టర్ మిక్కిలినేని రాధాకృష్ణమూర్తి ప్రజల హృదయాలలో చిరస్మరణీయుడు అని ఆంధ్రప్రదేశ్ ప్రజా నాట్యమండలి, గుంటూరు జిల్లా కార్యదర్శి ఆరేటి రామారావు అన్నారు. తెనాలి గాంధీనగర్ బొల్లిముంత శివరామకృష్ణ ఫౌండేషన్ హాలులో అభ్యుదయ కళా సమితి, ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం జరిగిన మిక్కిలినేని వర్ధంతి సభలో రామారావు మాట్లాడారు. సభకు జిల్లా అధ్యక్షులు బొల్లి ముంత కృష్ణ అధ్యక్షత వహించారు. రామారావు తన ప్రసంగంలో మిక్కిలినేని ప్రజానాట్యమండలి వ్యవస్థాపక సభ్యునిగా ఆ ఉద్యమంలో కళారూపాల ఉద్ధరణ కోసం ఏడు దశాబ్దాలకు పైగా పాటుపడ్డాడని అన్నారు. నాటక, బుర్రకథ, కోలాటం తదితర కళల ద్వారా వేలాది ప్రదర్శ నలు యిచ్చి ప్రజా చైతన్యం కోసం కృషి చేశారన్నారు. కమ్యూనిస్టుపార్టీలో చేరి కార్యకర్తగా పని చేస్తూ సమా జానికి ఎదురు తిరిగి భార్య చేత వందలాది ప్రదర్శనలిచ్చిన "మాభూమి" నాటకంలో ఆమెను నటింప జేశారని చెప్పారు. సుమారు 400 పైగా చిత్రాలలో నటించారు. పరిశోధక గ్రంథాలు వ్రాసి తెలుగు సాహిత్య అకాడమి బహుమతి అందుకున్నారని అన్నారు. అధ్యక్షత వహించిన కృష్ణ ఆయన జీవిత విశేషాలను గ్రంథాలను వివరించారు. సిహెచ్. శ్రీదేవి మాట్లాడుతూ ఆయన నాటక అకాడమి సభ్యునిగా, సినీ ఆర్టిస్టు సంస్థ కార్యద ర్శిగా జానపద సంగీత, నృత్య కళాగ్రంథాలను రచించార న్నారు. అమెరికన్ "బయోగ్రాఫిక్" సంస్థలో మిలీనియం ప్రముఖునిగా గౌరవం పొందారన్నారు. మెజీషియన్, గాయకుడు, నటుడు తోట నాగేశ్వరరావు స్వాగతం పలి కారు. సభలో కళాకారులు, సాహితీవేత్తలు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, TALLA SUDHAKARA REDDY S/o. TALLA KABBA REDDY (Old Name), R/o. D.No.12-20-24/A, Prakash Nagar, Narasaraopet, Palnadu District - 522601, A.P, have changed my name to TALLA SUDHAKAR REDDY. Hereafter my name is known as TALLA SUDHAKAR REDDY.

ది ఆంధ్రప్రదేశ్ స్టేట్ కో-ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్

(గవర్నమెంట్ పార్ట్‌నర్డ్ షెడ్యూల్డ్ బ్యాంక్)
27-29-28, ఎన్.టి.ఆర్. సహకార భవన్, గవర్నర్ పేట,
విజయవాడ-520002, ఫోన్ నెం.0866-2429080, 7729993171

బంగారు నగల వేలం నోటీసు

ఈ దిగువ పట్టికలో పేర్కొనబడిన వ్యక్తులు మా వద్ద బంగారు నగలు తాకట్టు పెట్టి అప్పు తీసుకొనియున్నారు. సదరు బాకీలు సకాలంలో చెల్లించనందున వాటి బకాయిలు పూర్తిగా చెల్లించి నగలు విడిపించుకొనవలసిందిగా మా వద్ద గల వారి చిరునామాలకు పలుమార్లు నోటీసులు పంపించినాము. సదరు బకాయిలు చెల్లించనందున **తేది.02.03.2023 (గురువారం) సాయంత్రం 04 : 00 గంటలకు మా బ్యాంకు (ప్రధాన కార్యాలయ)** ఆవరణలో మా వద్ద తాకట్టులో ఉన్న బంగారు ఆభరణములను వేలం వేసి బకాయిలను జమచేయబడును. ఇంకనూ ఏమైనా బాకీ మిగిలి ఉన్నయెడల చట్టరీత్యా బాకీదారుల నుండి వసూలు చేయబడును. ఆసక్తి ఉన్న వారు వేలములో పాల్గొనవచ్చును. వేలములో పాల్గొనువారు రూ.10 వేలు (E.M.D) ధరావత్తు సొమ్ము కట్టవలెను. ఎట్టి కారణము చూపకనే వేలమును నిలిపివేయుటకుగాని, వేలములో ఎక్కువ ధరకు పాడిన ధరను (Highest Bid) ఆఫరు తిరస్కరించుటకుగాని సర్వహక్కులు బ్యాంకు వారికి ఉన్నవి. వేలములో వస్తువులు పాడుకున్నవారు నగదు వెంటనే చెల్లించవలెను. మరింత సమాచారం కొరకు AGM (BRCC), APCOB వారిని సంప్రదించగలరు.

లోన్ ఖాతా నెం.	ఖాతాదారుని పేరు, చిరునామా	మొత్తము బరువు గ్రా॥
మంగళగిరి శాఖ		
110000460996	కె. వీరస్వామి, డి.నెం.4-78, గణపవరం, మైలవరం మండలం, కృష్ణా జిల్లా-521230.	6.000
చెంచుపేట శాఖ		
110000197548	వి. శ్రీ దుర్గ భాయ్, డి.నెం.10-38-4, అమరావతి ప్లాట్స్, చెంచుపేట, తెనాలి, గుంటూరు-522202.	20.400

తేది : 23.02.2023
ప్రదేశం : విజయవాడ
సం/-
అసిస్టెంట్ జనరల్ మేనేజర్

విశాలాంధ్ర పల్నాడు జిల్లా

వేమన యోగి వార్షికోత్సవం

విశాలాంధ్ర-పెదకూరపాడు రూరల్ : మండల పరిధిలోని 75 తాళ్లూరు గ్రామంలో వేమన యోగి 45 వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆధ్యాత్మిక గురువులు కవీశ్వరానంద స్వామీ పాల్గొని మాట్లాడుతూ వేమన పద్యాల ద్వారానే అనేక మంది కవులకు ఆదర్శంగా ప్రతి పద్యములు అర్థాలు ఉండే విధంగా మనిషి జీవితానికి కావలసిన ఆణిముత్యాల పద్యాలను ప్రపంచానికి అందించారని, అలాంటి మహనీయుల వార్షికోత్సవం జరుపుకోవడం శుభపరిణామన్నారు. ప్రతి మనిషిని అనేక తప్పులు చేసినప్పటికీ వాటిని సర్దిద్దుకున్న వారే మహనీయులవుతారని, అలాంటి వ్యక్తి వేమన యోగని ఆయన అన్నారు. యోగి వేమన పద్యాల పుస్తకాలు పంపిణీ చేసి విచ్చేసిన భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో యోగి వేమన నిర్వాహకులు కొల్లి బ్రహ్మారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, బి.ముసలయ్య, సిగ్గు వెంకటేశ్వరరావు, మహాలక్ష్మి, వీరమ్మ, పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

కన్నెగంటికి ఘన నివాళి

విశాలాంధ్ర-దుర్గి : ఆనాటి బ్రిటీష్ పాలకులకు వ్యతిరేకంగా పల్నాడులో పుల్లరి వ్యతిరేక ఉద్యమం నడిపిన నాయకుడు కన్నెగంటి హనుమంతు 101వ వర్ధంతి కార్యక్రమాన్ని దుర్గిలో బుధవారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికీ ప్రభుత్వ విప్, మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి విచ్చేశారు. బస్టాండ్ సెంటర్లో ఉన్న కన్నెగంటి విగ్రహానికి పార్టీ నాయకులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పల్నాడు ప్రాంతంలో బ్రీటిష్ వాదులకు ఎదురొడ్డి పోరాటం చేసి పుల్లరి ఉద్యమం నడిపిన మహనీయుడు కన్నెగంటి హనుమంతు అన్నారు. పేద వర్గాల వారి కోసం ప్రాణాలు అర్పించారన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ యేచూరి సునీత సాయి శంకర్, ఉన్నం పెద్దబాయి, జడ్పీటీసీ. యల్లమంద, వెలిదండి గోపాల్, ఎంపీటీసీ గోపాల్, తోటకూర నాగేశ్వరరావు, యరబోతుల శ్రీనివాసరావు, శెట్టిపల్లి కోటేశ్వరరావు, కటకం చిన వెంకటయ్య, రామారావు, వెంకటరెడ్డి, గూడా రామకృష్ణ, బుచ్చిబాబు, జంగా కొండలు, జక్కా బాజీబాబు, యకటీల నర్సయ్య పాల్గొన్నారు.

టీడీపీ ఆధ్వర్యంలో రాస్తారోకో

విశాలాంధ్ర-రొంపిచర్ల: మండలంలో అలవాల గ్రామానికి చెందిన వెన్నా బాలకోటిరెడ్డిపై ఈ నెల 1న జరిగిన కాల్పుల్లో హాస్పిటల్లో చికిత్స పొందుతూ రెండు రోజుల క్రితం మృతి చెందారు. కాగా బుధవారం గుంటూరు నుండి అంబులెన్స్‌లో వెన్నా బాలకోటిరెడ్డి భౌతికాయాన్ని నరసరావుపేటకు తీసుకోస్తుండగా ఎస్ఆర్‌కెటి వద్ద పోలీసులు అడ్డుకోవటానికి నిరసనగా స్థానిక విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద గల హైవే రోడ్డుపై టిడిపి నాయకులు, కార్యకర్తలు రాస్తారోకో చేశారు. జోహార్ బాలకోటిరెడ్డి, అరవిందబాబు నాయకత్వం వర్ధిల్లాలి, వైసిపి డౌన్ డౌన్, జై టిడిపి అంటూ నినాదాలు చేశారు. తమ నాయకుడి భౌతికాయాన్ని విడుదల చేసేంతవరకూ ఇక్కడ నుండి కదిలేది లేదంటూ అలవాల గ్రామానికి చెందిన టిడిపి నాయకులు, కార్యకర్తలు, బాలకోటిరెడ్డి అభిమానులు రోడ్డుపై బైఠాయించారు. పోలీసులు వచ్చి సర్ది చెప్పిన వారు వినిపించుకోలేదు. ఈ సందర్భంగా రోడ్డు కిరువైపులా భారీగా వాహనములు నిలిచిపోయాయి. ఎట్టకేలకు నరసరావుపేటలో బాలకోటిరెడ్డి భౌతికాయాన్ని పోలీసులు విడిపించటంతో రాస్తారోకో విరమించారు. సుమారు 4 గంటలపాటు రాస్తారోకో జరిగింది. నరసరావుపేట నుండి బాలకోటిరెడ్డి భౌతికాయాన్ని మండలంలో అంతియాత్ర నిర్వహించారు. అనంతరం ఆయన స్వగ్రామం అలవాల గ్రామంలో అశ్రునయనాలతో అంత్యక్రియలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నరసరావుపేట నియోజకవర్గ టిడిపి ఇన్ చార్జ్ డా.చదలవాడ అరవిందబాబు, టిడిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోనుగుంట్ల కోటేశ్వరరావు, మాజీ ఎంపీపీ మొండితోక రామారావు, పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సదస్సును జయప్రదం చేయాలి

విశాలాంధ్ర-వినుకొండ: జాతీయ అంతర్జాతీయ ఆర్థిక పరిణామాలు సంక్షోభాలపై ఫిబ్రవరి 28న విజయవాడలోని ప్రెస్ క్లబ్‌లో జరగనున్న రాష్ట్ర స్థాయి సదస్సును జయప్రదం చేయాలని దేశభక్తి ప్రజాతంత్ర ఉద్యమం(పిడిఎం) ఆధ్వర్యంలో బుధవారం వినుకొండలోని బార్ అసోసియేషన్ హాలు ఆవరణలో కరపత్రాల ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పిడిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రామకృష్ణ మాట్లాడుతూ దేశంలో నేడు సంక్షోభం తీవ్రస్థాయికి చేరిందని దాని ఫలితమే యువతకు ఉపాధి అవకాశాలు లేకపోవడం, నిరుద్యోగ సమస్యను ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం, ఆర్థిక అసమానతలు పెరగడం, రైతుల ఆత్మహత్యలు, ఆకలి చావులు, పేదరికం పెరగడం లాంటివి పెరిగిపోతున్నాయని అన్నారు. దీనికి కారణం పాలకులు దేశ విదేశీ పెట్టుబడిదారులకు దేశ సంపదను దోచిపెడుతున్నారన్నారు. మరోవైపు ప్రజలు పన్నులు అధిక ధరల భారంతో పేదరికంలో నెడుతున్నారని, ఇవి పూర్తిగా ప్రజా వ్యతిరేక విధానాలని ఈ విధానాలకు వ్యతిరేకంగా ప్రజలందరూ ఐక్యంగా ఉద్యమించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఉమ్మడి జిల్లా సీనియర్ నాయకులు రెడ్డి బోయిన ప్రసన్నకుమార్, చిన్న సంపెంగుల యోబు, ఎమ్మార్పీఎస్ నాయకులు బి.కొర్నేలు, దళిత నాయకులు లేహేమియా, పిడిఎం నాయకులు ఎస్ కే దర్యావలి తదితరులు పాల్గొన్నారు.

సర్వేపల్లి రాధాకృష్ణ కళావేదిక ప్రారంభం

విశాలాంధ్ర-శావల్యాపురం: ఉపాధ్యాయులు విద్యార్థులకు విద్య నేర్పడమే కాక సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయమని మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు అన్నారు. మండలంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్న పాఠశాలలో సుమారు రూ.4లక్షలతో నూతనంగా నిర్మించిన సర్వపల్లి రాధాకృష్ణ కళావేదికను బుధవారం మాజీ ఎమ్మెల్యే మక్కెన ప్రారంభించారు. ఈసందర్భంగా సర్వేపల్లి రాధాకృష్ణ కళావేదిక నిర్మాణానికి సహకరించిన పులిపాటి శ్రీనివాసరావు బెజవాడ నాగేశ్వరావు లను ఘనంగా సత్కరించారు. ఈకార్యక్రమంలో ఎంఈఓ మద్దికుంట సాంబశివరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు, బెజవాడ వెంకట్రావు, గాలి శ్రీనివాసరావు, కేజే రమేష్, దుబ్బల దాసు, హెచ్ఎంలు విజయభాస్కర్ వెంకటేశ్వర్లు, శంకర రంగారావు, అనిత, పిడి రాగుల రాధాకృష్ణ, గుడివాడ గుర్నాథం, తదితరులు పాల్గొన్నారు.

మంగళ శాసనాలు అందజేత

విశాలాంధ్ర-తాడేపల్లి : నులకపేటలోని చైతన్య తపోవన్‌లో రజితోత్సవ వేడుకలలో బుధవారం త్రిదండి చిన్న జీయర్ స్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరుగుతున్న రజితోత్సవ వేడుకలలో చిన్న జీయర్ స్వామి మాత శివానంద సరస్వతికి మంగళ శాసనాలు అందించారు. జీర్ ఎడ్యుకేషన్ ట్రస్ట్ నిర్వాకులు వెంకటాచార్యులు, మాతా శివచైతన్యనంద పాల్గొన్నారు.

మహాధర్నా జయప్రదం చేయండి: మారుతి

విశాలాంధ్ర-వినుకొండ: సీపీఐ ఆధ్వర్యంలో విజయవాడ నగరంలో మార్చి2న జరగనున్న మహాధర్నాను విజయవంతం చేయాలని ఆ పార్టీ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతి వరప్రసాద్ ప్రజలను కోరారు. సీపీఐ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా పట్టణాలలో, గ్రామీణ ప్రాంతాలలో జగనన్న కాలనీలలో ఇళ్ల లబ్ధిదారులకు ఒక్కొక్కరికి ఇంటి నిర్మాణానికి ఐదు లక్షలు ఇవ్వాలని, టిడ్కో గృహాలు వెంటనే పంపిణీ చేయాలని పేర్కొన్నారు. బుధవారం వినుకొండ మండలం కొత్తపాలెం గ్రామంలో జగనన్న కాలనీని సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో ఉన్న పేద ప్రజలకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేస్తానని ఆ స్థలాలలో ప్రభుత్వమే ఇల్లు నిర్మించి ఇస్తుందని ఎన్ని కలలో వాగ్దానం చేశారని కానీ ఇంతవరకు ఇళ్ల నిర్మా ణాలు చేపట్టలేదన్నారు. గత ప్రభుత్వంలో నిర్మించిన టిడ్కో గృహాలను తను అధికారంలోకి వస్తే ఒక రూపాయితో లబ్ధిదారులందరికీ పంపిణీ చేస్తానని ఇంతవరకు ఆ గృహాలను పంపిణీ చేయలేదని అన్నారు. ఈ సందర్భంగా సీపీఐ ఆధ్వర్యంలో రాష్ట్రమంతా జగనన్న కాలనీలు టిడ్కోగృహాలు సందర్శించి లబ్ధిదారులను కలిశామన్నారు. జగనన్న కాలనీ లబ్ధిదారులకు రక్షా ఎనభై వేలు మాత్రమే కేటాయించి ఇల్లు కట్టుకోవాలని ఒత్తిడి చేయడం సరియైన పద్ధతి కాదని ఒక్కొక్క ఇంటికి ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని సిపిఐ డిమాండ్ చేస్తుందని అన్నారు. మార్చి 2న విజయవాడలో సీపీఐ ఆధ్వర్యంలో జరిగే మహా ధర్నాలో లబ్ధిదారులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ వినుకొండ నియోజకవర్గ కార్యదర్శి బూదాల శ్రీనివాసరావు, మండల కార్యదర్శులు బూదాల సాగర్, పిన్నిబోయిన వెంకటేశ్వర్లు, ఎ.పవన్ కుమార్, సోమవరపు దావీదు, ధూపాటి మార్కు, వెంకటేశ్వర్లు, చూడాల సాంబయ్య పాల్గొన్నారు.

మూడేళ్లలో జరిగిన మేలును వివరించాలి: మంత్రి

విశాలాంధ్ర-సత్తెనపల్లి : ప్రభుత్వం అందిస్తున్న పారదర్శక సంక్షేమం పట్ల అత్యధిక మంది ప్రజల సంతృప్తికరంగా ఉన్నారని రాష్ట్ర జలవనరుల మంత్రి అంబటి రాంబాబు పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని బృగుబండ గ్రామంలో సచివాలయ కన్వీనర్లు, గృహసారథుల ఒకరోజు శిక్షణ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. సచివాలయ కన్వీనర్లు ప్రజాప్రతినిధులను, నాయకులను పార్టీని, గృహసర్థులను సమిష్టి కృషితో సమన్వయం చేయాలన్నారు. గృహసారథులు చిత్తశుద్ధితో పనిచేసి గత మూడేళ్లలో ఈ ప్రభుత్వం అన్ని వర్గాలకు పారదర్శకంగా అందించిన సంక్షేమ పథకాలను క్షుణ్ణంగా వివరించి వారిని చైతన్యం చేయాల్సిన అవసరం ఉందన్నారు. మార్చి నెల 18వ తేదీ నుంచి ఇంటింటికి వెళ్లే కార్యక్రమం కొనసాగుతుందని, అందుకు అందరూ సిద్ధంగా ఉండాలన్నారు. గతంలో ఏ ప్రభుత్వం ఈ స్థాయిలో సంక్షేమ పథకాలను ఇంత పారదర్శకంగా అందించలేదని ఈ విషయాన్ని మీరు గమనించాలన్నారు. కార్యక్రమానికి బృగుబండ, పాకాల పాడు, కంకణాలపల్లి, ధూళిపాళ్ల, కందుల వారి పాలెం గ్రామాల నుంచి సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు పాల్గొన్నారు. సమావేశంలో రూరల్ మండల పార్టీ కన్వీనర్ రాయపాటి పురుషోత్తం, రాష్ట్ర రైతు సలహా మండలి సభ్యులు కళ్ళం విజయభాస్కర్ రెడ్డి, ఎంపీపీ షేక్ ఎలవర్తిపాటి జైబూన్ బి, వైస్ ఎంపీపీ అన్నదాసు శ్రీనివాసరావు, జేసీ ఎస్ మండల ఇన్‌ఛార్జ్ చిలకా జైపాల్, సంకటి శాంసన్, ధూళిపాళ్ల సొసైటీ చైర్మన్ నలబోతు శివన్నారాయణ, బృగబండ, పాకాలపాడు, గోగులపాడు, కందులవారిపాలెం గ్రామాల సర్పంచులు గండు పద్మావతి, తిప్పిరెడ్డి సుజాత లక్ష్మి గుంజి విజయ్, వెంకటరెడ్డి స్థానిక నాయకులు ఇనుకొల్లు దేశి బాబు, గంప నరసింహారావు, చందు సాంబశివరావు, నరసింహరావు, దుగ్గి రాంబాబు, శ్రీహరి. స్థానిక నాయకులు ఉన్నారు.

బీసీలకు సముచిత స్థానం జగన్ పాలనలోనే సాధ్యం: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-మాచర్ల: ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల సంక్షేమానికి సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. వైసిపి కార్యాలయంలో బుధవారం ఆయన విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీలు ఆర్థికం, సామాజికం, రాజకీయంగా అన్ని రంగాలలో అభివృద్ధి చెందేందుకు గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా వారికి చట్టసభల్లో ప్రాధాన్యత కల్పించారన్నారు. ఈ క్రమంలోనే ఖాళీ అయిన 18 ఎమ్మెల్సీలలో 11 స్థానాలు బీసీలకు, ఎస్సీలకు 2, ఎస్టిలకు 1, కేటాయించి ఆయన ఉదార స్వభావాన్ని చాటుకున్నారన్నారు. తెలుగుదేశం పార్టీ బీసీల ప్రభుత్వం అంటూ గొప్పలు చెప్పుకునే మాజీ సీఎం చంద్రబాబు నాయుడు బీసీలకు ఏమాత్రం చట్టసభల్లో ప్రాధాన్యత కల్పించాడో సమాధానం చెప్పాల న్నారు. సీఎం జగన్ మోహన్ రెడ్డి నాలుగేళ్ల పాలనలో సర్పంచుల నుండి ఉప ముఖ్య మంత్రి పదవుల వరకు బీసీలకు కల్పించిన ప్రాధాన్యత మరే రాష్ట్రంలో జరగలేదన్నారు. రాష్ట్ర అభివృద్ధి, పేద ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు పాటుపడుతున్న సీఎం జగన్‌పై, మాజీ సీఎం చంద్రబాబు తనయుడు లోకేష్ చేస్తున్న దుష్ప్రచారాన్ని ప్రజలు గమనిస్తున్నారన్నారు. చంద్రబాబు తప్పుడు ప్రచారాలను ప్రజలు నమ్మవద్దన్నారు. ఇచ్చిన ఎన్నికల హామీలను వందశాతం జగన్ నెరవేర్చి చూపించాడని, నాటి చంద్రబాబు పాలనలో ఎన్నికల హామీలను ఎందుకు నెరవేర్చలేదో సమాధానం చెప్పాలన్నారు. రెండు లక్షల మంది పైచిలుకు నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలను కల్పించి దేశంలో ఎక్కడా లేని విధంగా సచివాలయం వ్యవస్థను నెలకొల్పి పాలనను ప్రజలకు చేరువలోకి తెచ్చిన ఏకైక ముఖ్యమంత్రి సీఎం జగన్ అన్నారు. నాడు-నేడు పథకంలో భాగంగా కోట్లాది రూపాయలు వెచ్చించి ఎన్నో అభివృద్ధి పనులను రాష్ట్రంలో చేశారన్నారు. చంద్రబాబు, లోకేష్ ఇప్పటికైనా చౌకబారు విమర్శలు మానుకోవాలని, లేకపోతే ప్రజలు తగిన బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. సమావేశంలో మున్సిపల్ చైర్మన్ బోయ రఘురామిరెడ్డి, షేక్ షఫీ, షేక్ అక్బర్, శ్రీరెడ్డి గోపిరెడ్డి, శ్రీనివాస శర్మ, షేక్ అజీజ్ తదితరులు పాల్గొన్నారు.

భూముల పరిశీలన

విశాలాంధ్ర-వెల్దుర్తి: మండల పరిధిలోని ప్రభుత్వ భూములలో సాగులో ఉన్న రైతులు తమకు పట్టాలు ఇవ్వాలని అర్జీలు పెట్టుకోవడంతో సదరు భూముల పరిశీలనకు ఆర్డీఓ అద్దయ్య బుధవారం మండలంలో పర్యటించారు. సుమారు 82 ఎకరాలకు 52 అర్జీలు దాఖలయ్యాయి. అర్జీలు పెట్టుకున్న రైతులు భూములపై ఉన్నారో లేదో అని పరిశీలనకు వచ్చిన ఆర్డీఓ అద్దయ్య అన్ని గ్రామాల్లో పర్యటించి సంతృప్తి వ్యక్తం చేశారు. త్వరలోనే అర్జీలు పెట్టుకున్న రైతులకు పట్టాలు మంజూరయ్యేందుకు ఉన్నతాధికారులకు నివేదిక పంపిస్తామన్నారు. కార్యక్రమంలో ఆయన వెంట మండల తాసిల్దార్ శ్రీనివాస్ యాదవ్, డిప్యూటీ తాసిల్దార్ బ్రహ్మయ్య, పలువురు సర్వేయర్లు, వీఆర్వోలు ఆయన వెంట ఉన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికే గడప గడపకు

విశాలాంధ్ర-శావల్యాపురం : ప్రజల సమస్యలను నేరుగా పరిశిలించి వాటిని సత్వరమే పరిష్కరించడం కోసమే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అన్నారు. మండలంలోని వేల్పూరు గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటింటికీ వెళ్లి నవరత్న పథకాల అమలును లబ్దిదారులకు వివరించి, లబ్ధిపై జగన్మోహన్ రెడ్డి సంతకం చేసిన కరపత్రాలను అందజేశారు. ఎమ్మెల్యే స్వయానా ఇంటికి విచ్చేయడం, తమ కష్టసుఖాలు అడిగి తెలుసుకుని ప్రభుత్వ తరుపున మరింతగా అండగా నిలుస్తామని భరోసా ఇవ్వడం చాలా గొప్ప విషయమన్నారు. వాలంటీర్ వ్యవస్థ ద్వారా గతంలో మాదిరిగా జేబులో వేసుకుని ప్రజల దగ్గర బాదకుండా వారి సొమ్ము వారికే ఎటువంటి దళారుల జేబులోకి పోకుండా అందివ్వడం జరుగుతుందన్నారు. సంక్షేమ పథకాలను ఇళ్ల వద్దకే చేరుస్తున్న ఘనత జగన్‌దే అన్నారు. ఎంపీపీ ముండ్లమూరి సుహాసిని అనిల్ కుమార్, సర్పంచ్ రంతు శ్రీనివాసరావు, సొసైటీ చైర్మన్ నాగులపాటి చెన్నయ్య, ఎంపీటీసీ లింగా పున్నమ్మ శ్రీనివాసరావు, ఉప సర్పంచ్ మారాసు రామయ్య, తుమాటి కబ్బారావు, ముంద్రు రాఘవరావు, స్వర్ణాల వెంకట్రావు, ముంద్రు సాంబశివరావు, నాగులపాటి శ్రీనివాసరావు, కర్ణా శ్రీనివాసరావు, చెన్నా శ్రీనివాసరావు, ఆలపాటి సాంబశివరావు, సురాబత్తుని కృష్ణారావు వడ్లమూడి రామకృష్ణయ్య, సాదినేని చిన వెంకయ్య, వడ్లమూడి శ్రీనివాసరావు, ముండ్లమూరి నీలాద్రి, బోయపాటి పుల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఆధార్ సేవలను వినియోగించుకునేలా చర్యలు

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: ఆధార్ సేవలను గ్రామీణ ప్రజలు వినియోగించుకునేలా ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలని తహశీల్దార్లను, ఎంపీడీవోలను జిల్లా కలెక్టర్ వేణుగోపాల రెడ్డి ఆదేశించారు. జిల్లాలో ఆధార్ సేవలను అందుబాటులోకి తీసుకువచ్చేందుకు ఎంపిక చేసిన 51 గ్రామ, వార్డు సచివాలయాల్లో ఆధార్ సెంటర్ల ఏర్పాటుకు అసవరమైన కిట్స్ బుధవారం కలెక్టరేట్ లోని వీసీ సమావేశ మందిరంలో కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి, జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ కత్తెర హెనీ క్రిస్టీనా, ఎమ్మెల్సీ, ప్రభుత్వ విప్ డొక్కా మాణిక్యవరప్రసాదు, శాసనసభ్యులు కిలారి వెంకట రోశయ్య సచివాలయ ఉద్యోగులకు అందించారు.

ఏసుక్రీస్తు లోక రక్షకుడు

విశాలాంధ్ర-విజయపురి సౌత్ : ఏసుక్రీస్తు లోక రక్షకుడని సాగరమాత ఆలయ విచారణ గురువులు పామిశెట్టి జోసఫ్ బాలసాగర్ అన్నారు. బుధవారం దేవాలయంలో శ్రమదినాలను పురస్కరించుకొని నిర్వహించిన దివ్యబలిపూజా కార్యక్రమంలో ఆయన భక్తులనుద్దేశించి ప్రసంగించారు. బుధవారం నుంచి ఉపవాస కాలం మొదలవుతుందన్నారు. ఈ 40 శ్రమల దినములను అందరూ ఆచరిస్తూ ఎక్కువ సమయం ప్రార్థనలో గడుపుతూ ఏసుక్రీస్తును ఆరాధించాలన్నారు. ఏసుప్రభువు మానవుడై మన రక్షణకై శ్రమపడిన విధమును ఈ ప్రత్యేక దినమున జ్ఞాపకం చేసుకొనుట మనకెంతో ఆశీర్వాదమన్నారు. అనంతరం 14 స్థలాలలో భక్తులు ప్రదక్షణలు చేసి ప్రార్థనలు చేశారు. ఆ తరువాత 40 రోజులు దీక్ష తీసుకునే భక్తులకు విచారణ గురువులు జోసఫ్ బాలసాగర్, జోసఫ్ తంబి, బ్రదర్ అనిల్ కుమార్ మాలలు వేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు దుగ్గింపూడి ఇన్నారెడ్డి, జెక్కిరెడ్డి చిన్నపరెడ్డి, కె.శౌరిరాజు, శౌరిబాబు, మరియదాసు తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ పాలనలో పెరిగిన దౌర్జన్యాలు, దాడులు

విశాలాంధ్ర-పెదకూరపాడు రూరల్ : వైసీపీ హయాంలో దౌర్జన్యాలు, దాడులు పెరిగాయని, పోలీసులు ఉత్సవ విగ్రహాలుగా మారిపోయారని టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మద్దిరాల గంగాధర్ విమర్శించారు. గన్నవరంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయంపై వైసీపీ వర్గీయుల దాడిపై గంగాధర్ మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్ష పార్టీలపై దాడులు, బెదిరింపులు, విధ్వంసాలకు తెగబడుతోందని, ఇది వైసీపీ దిగజారుడు రాజకీయాలకు పరాకాష్ట అని గంగాధర్ అన్నారు. గన్నవరంలో విధ్వంసానికి పాల్పడిన వైకాపా శ్రేణులను వదిలేసి, టీడీపీ వారిని పోలీసులు అరెస్టులు చేయటం దుర్మార్గమన్నారు. పోలీసులు స్వతంత్ర ప్రతిపత్తిని వదిలి, అధికార వైపాకాకు అనుకూలంగా వ్యవహరించడం తగదన్నారు. రాజకీయాల్లో భౌతిక దాడులను ప్రజలందరూ ముక్తకంఠంతో ఖండిస్తున్నారని మద్దిరాల గంగాధర్ పేర్కొన్నారు.

బీసీలకు పదవులు ఇచ్చినా.. అధికారాలు శూన్యం

విశాలాంధ్ర-పొన్నూరు: బీసీల పక్షపాత ప్రభుత్వం అని చెప్పుకునే వైయస్ జగన్మోహన్ రెడ్డి వారికి అధికారాలు ఇవ్వకుండా అలంకారప్రాయంగా మార్చి ద్రోహం చేస్తున్నారని సంగం సంగం డైరీ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే ధూళిపాల నరేంద్ర కుమార్ దుయ్యబట్టారు. తెలుగుదేశం పార్టీ చేపట్టిన ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా బుధవారం పొన్నూరు పట్టణ పరిధిలోని 6వ వార్డులో ఆయన పర్యటించారు. ఇంటింటికి తిరిగి ప్రభుత్వ వైఫల్యాలను వివరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఓ ప్రక్క సామాజిక న్యాయం చేస్తున్నామని, బీసీ లకు పెద్దపీట వేస్తున్నామని ప్రచారం చేసుకుంటున్నా ... అమలులో మాత్రం అది శూన్యమని పెదవులు అలంకారప్రాయంగానే కట్టబెడుతున్నారని అధికారాలు మాత్రం తమ చెప్పు చేతుల్లో ఉంచుకుంటున్నారని ఆయన విమర్శించారు. గన్నవరంలో తెలుగుదేశం పార్టీ నాయకులపై వైఎస్ఆర్ పార్టీ నాయకుల అరాచకాలను ఆయన ఖండించారు. దీనిపై ఉద్యమం చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దేశం పార్టీ నాయకులు టి లక్ష్మీనారాయణ చౌదరి, బుర్రు రామారావు, అహ్మద్ ఖాన్, మాదాల వెంకటేశ్వరరావు, ఆకుల సాంబశివరావు, జానీ బేగ్ ఫెరోజ్ ఇతరులు పాల్గొన్నారు.

క్రీడాకారులకు అభినందన సభ

విశాలాంధ్ర-వినుకొండ: ఆంధ్ర ప్రదేశ్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఇటీవల విశాఖపట్నంలో జరిగిన కోకో పోటీలలో వినుకొండలోని గుడ్ షెఫర్డ్ స్కూల్ విద్యార్థులు డి.కిరణ్ కుమార్, యు.నాగరాజు గుంటూరు జిల్లా కోకో టీముకు ఎంపికయ్యారు. విశాఖపట్నంలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొని ప్రతిభ కనబరిచారు. డి.కిరణ్ కుమార్ గుంటూరు జిల్లా జట్టు క్వార్టర్ ఫైనల్స్‌కు చేరుకోవటానికి ఉత్తమ ప్రదర్శన చేసినందుకుగాను సెలక్షన్ కమిటీ అతనిని జాతీయ పోటీలకు ఎంపిక చేశారు. అనంతరం గుడ్ షెఫర్డ్ స్కూల్ డైరెక్టర్ డాక్టర్ జి ఇన్నారెడ్డి క్రీడాకారులకు అభినందన సభ ఏర్పాటు చేసి మాట్లాడుతూ క్రీడలలో తమ విద్యార్థులు కూడా పాల్గొని ప్రతిభను కనబరుస్తున్నారని తెలియజేశారు. చదువు వలన సంస్కారం, జ్ఞానం సంపాదించుకోవచ్చని, క్రీడలతో శారీరిక దారుఢ్యం, మంచి ఆరోగ్యాన్ని సాధించుకోవచ్చని తెలియజేశారు. పాఠశాల ప్రిన్సిపాల్ జి లక్ష్మీ సునీత మాట్లాడుతూ కోకో ఆటలో జాతీయ పోటీలకు ఎంపికైన డి కిరణ్ కుమార్‌ని తదితర ఆటలలో పాల్గొన్న క్రీడాకారులను అభినందించారు. తమ పాఠశాల చదువులోనూ ఆటల్లోనూ అగ్ర స్థానంలో ఉండటం సంతోషంగా ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు జి.మంజుల రెడ్డి, మదన్ రెడ్డి, కిరణ్ రెడ్డి, క్రీడాకారులకు పి.ఈ.టిలకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

వాగులో పడి యువకుడి మృతి

విశాలాంధ్ర-చిలకలూరిపేట: రాజమండ్రి ప్రాంతానికి చెందిన యువకుడు కుప్పగంజి వాగులో స్నానానికి దిగి మృతి చెందిన సంఘటన బుధవారం వెలుగు చూసింది. రూరల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రి మండలం ఉప్పంపేట గ్రామానికి చెందిన నూకల సాయికుమార్ (28) జామాయిల్ కర్ర లోడు కోసం లారీ డ్రైవర్‌తో కలసి చిలకలూరిపేట మండలం కమ్మవారిపాలెం గ్రామానికి మంగళవారం వచ్చాడు. సాయంత్రం సమయంలో కమ్మవారిపాలెం-గోవిందపురం మధ్య నున్న కుప్పగంజి వాగులో దిగి గల్లంతయ్యాడు. వాగు ప్రవాహం తక్కువగా ఉన్నా, రైతులు తమ పొలాలకు నీళ్ల పెట్టుకొనేందుకు ఏర్పాటు చేసిన గోతిలో పడి మృతి చెందాడు. సాయి లారీ ఓనర్ సోమరాజు స్వయాన తమ్ముడు. క్లీనర్ లేకపోవటంతో డ్రైవర్‌కు సహాయకుడిగా వచ్చి ప్రమాదంలో చిక్కుకున్నాడని బంధువులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బుధవారం సాయంత్రం మృతదేహం లభ్యమైంది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అధికారుల నిర్లక్ష్యం.... నవతరం పార్టీ అధ్యక్షుడు

గోవిందపురం వాగులో గల్లంతయిన ప్రాంతాన్ని నవతరంపార్టీ జాతీయ అధ్యక్షుడు రావుసుబ్రహ్మణ్యం పరిశీలించారు. ఆర్డీవో శేషిరెడ్డికు ఫోన్ ద్వారా సమాచారం అందించారు. అధికారులు పట్టించుకోవటం లేదని ఫిర్యాదు చేశారు. గాలింపు చర్యలను పర్యవేక్షించిన ఆయన విలేకర్లతో మాట్లాడుతూ అధికారులు సరైన సమయంలో స్పందించలేదని, ఇటువంటి సమయాల్లో మానవతా దృక్పథంతో చర్యలు చేపట్టాల్సి ఉండగా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించారని ఆరోపించారు.

వేల్పూరును ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-శావల్యాపురం: వేల్పూరు గ్రామాన్ని రాష్ట్రం లోనే ఆదర్శంగా తీర్చిదిద్దుతానని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అన్నారు. గ్రామంలో రూ.3కోట్లతో నిర్మించిన నూతన సిమెంట్ రోడ్లను, రూ.40 లక్షలతో నిర్మించిన సచి వాలయం, రూ.23లక్షలతో నిర్మించిన రైతుభరోసా కేంద్రం, రూ.17లక్షలతో నిర్మించిన హెల్తు సెంటర్లను బుధవారం ఆయన ప్రారంభించారు. ముందుగా కార్యాలయాల నిర్మాణానికి స్థలాన్ని ఇచ్చిన స్థల దాతలను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జిడిసిసి బ్యాంక్ చైర్మన్ రాతంశెట్టి శీతారామాంజనేయులు మాట్లాడుతూ వేల్పూరు గ్రామ అభివృద్ధిలో ఎమ్మెల్యే పాత్ర ఎంతో కీలకమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ముండ్లమూరి సుహాసిని అనిల్ కుమార్, సర్పంచ్ రంతు శ్రీనివాసరావు, సొసైటీ చైర్మన్ నాగులపాటి చెన్నయ్య, ఎంపిటిసి లింగా పున్నమ్మశ్రీనివాసరావు, ఉప సర్పంచ్ మారాసు రామయ్య, గ్రామ పార్టీ అధ్యక్షులు తుమాటి కబ్బారావు, వైసిపి నాయకులు ముంద్రు రాఘవరావు, స్వర్ణాల వెంకట్రావు, నాగులపాటి శ్రీనివాసరావు, కర్ణా శ్రీనివాసరావు, చెన్నా శ్రీనివాసరావు, ఆలపాటి సాంబశివరావు, సురాబత్తుని కృష్ణారావు, వడ్లమూడి రామకృష్ణయ్య, ముండ్లమూరి నీలాద్రి, బోయపాటి పుల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

అమ్మవారి తిరునాళ్ళ విజయవంతం చేయాలి

విశాలాంధ్ర-దుర్గి : మార్చి 12వ తేదీన జరిగే నిదానంపాడు శ్రీలక్ష్మీ అమ్మవారి తిరునాళ్ళ(జాతర)ను విజయవంతం చేయాలని తహశీల్దార్ జి.రమేష్ కుమార్ ఆదేశించారు. బుధవారం అమ్మవారి దేవస్థానం ముఖ మండపంలో తిరునాళ్ళ ఏర్పాట్లపై అన్ని శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ క్లోరినేషన్, శానిటేషన్ పరిశుభ్రంగా చేయాలని, వచ్చే భక్తులకు అసౌకర్యం కలగకుండా మెరుగైన సదుపాయాలు కల్పించాలని కోరారు. ఎక్కడికి అక్కడ తాగునీరు అందించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. కుంకుమబండ్లు వచ్చే దారిలో ఇబ్బందులు కలగకుండా రోడ్లను ఏర్పాటు చేయాలని, అడ్డుగా ఉన్న విద్యుత్ వైర్లను తొలగించాలని ఆదేశించారు. మహాశివరాత్రికి కోటప్పకొండ తిరునాళ్ళకు భక్తులు వచ్చిన విధంగా అమ్మవారి తిరునాళ్ళకు భక్తులు వస్తారని, దానికి తగ్గట్టుగా సమిష్టి కృషితో ప్రజలందరూ తిరునాళ్ళను ఆస్వాదించేలా అన్ని శాఖలు కృషి చేయాలని అన్నారు. ఈ సమావేశానికి గైహాజరైన అధికారులు తదుపరి నిర్వహించే రెండవ సమావేశానికి హాజరు కావాలని, లేనియెడల సంబంధిత అధికారులుపై చర్యలు గైకొనాలని కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తానని అన్నారు. కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణాధికారి ఎస్. నరసింహ బాబు, డాక్టర్ సతీష్, ఏఈ రాంబాబు, మాచర్ల ఆర్టీసీ సూపర్ వైజర్ లాలునాయక్, అగ్నిమాపక ఇన్‌ఛార్జ్ అధికారి ఎం.లక్ష్మయ్య, విఆర్వోలు రంగారావు, గంగమ్మ, జానీభాష, ఆలయ సీనియర్, జూనియర్ అసిస్టెంట్లు అమరయ్య, శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉచిత ఉపాధి శిక్షణ కోర్సులు

విశాలాంధ్ర-మాచర్ల: పట్టణంలోని నిరుద్యోగ, యువతి యువకులకు అభయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత ఉపాధి శిక్షణ కోర్సులను ప్రారంభించనున్నట్లు ఆ సంస్థ నిర్వాహకులు స్వామి బాలచంద్ర తెలిపారు. సొసైటీ కాలనీలోని సత్య సాయి అర్బన్ హెల్త్ సెంటర్‌లో బుధవారం ఆయన మాట్లాడారు. స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రాం 90 రోజులలో టైలరింగ్,45 రోజులలో బ్యూటీషియన్, 30 రోజులలో డ్రైవింగ్, మొబైల్ టెక్నాలజీ వంటి కోర్సులలో ట్రైనింగ్ ఇస్తారన్నారు. శిక్షణ పొందిన వారికి 50 శాతం రాయితీపై ఆయా కోర్సులకు వినియోగించే కిట్లను అందిస్తారన్నారు. శిక్షణ పొందే అభ్యర్థులకు ఎలాంటి విద్యార్హత అన్నారు. ఇలాంటి మంచి అవకాశాన్ని పట్టణంలో నిర్వహించేందుకు ముందుకొచ్చిన శ్రీ సత్య సాయి సేవా సమితి కన్వీనర్ జక్కా శ్రీనివాసరావు, అక్కినేని అఖిల్‌ను ఆయన అభినందించారు. మార్చి 1వ తేదీ నుండి శిక్షణ తరగతులు ప్రారంభమవుతాయన్నారు. వివరాలకు సెల్ 915458 0684ను అందుబాటులో ఉంచామన్నారు. ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువత యువకులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

చేపల చెరువులో మట్టి అక్రమ తవ్వకాలు

విశాలాంధ్ర-శావల్యాపురం: గుంటూరు-కర్నూలు జాతీయ రహదారి ప్రక్కన మండలంలోని పోట్లూరు పంచాయతీ పరిధిలోని గంగమ్మకుంట చేపల చెరువులో అధికారపార్టీ నాయకులు కొందరు బుధవారం అక్రమంగా మట్టి త్రవ్వకాలు నిర్వహించారు. పోట్లూరు గ్రామ పంచాయతీ పరిధిలోని కృష్ణాపురం గ్రామానికి చెందిన అధికారపార్టీ నాయకుడు ఇటీవల తాను కొన్న పొలంలో మెరక తోలుకొనేందుకు పంచాయతీ పరిధిలోని చేపల చెరువులలో అధికారుల నుండి ఎటువంటి అనుమతులు లేకుండా పట్టపగలే యక్సవేటర్ సహాయంతో మట్టిని త్రవ్వి ట్రాక్టర్లతో సొంత పొలానికి తరలించినట్లు స్థానికులు తెలిపారు. పట్టపగలే ఇటువంటి అక్రమాలు జరుగుతున్నా అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తనట్లుగా వ్యవహరిస్తున్నారని ప్రజల నుండి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ విషయంపై పంచాయతీ కార్యదర్శి కోమటినేని అశోక్ చౌదరిని వివరణ కోరగా చేపల చెరువులో మట్టి తవ్వకాలకు తాము ఎవరికీ అనుమతులు ఇవ్వలేదని, విచారణ చేసి తగిన చర్యలు తీసుకొంటామని అన్నారు.

మహారాజశ్రీ గురజాల సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

E.A.64/2022 E.P 18/2019 O.S. 209/2013

బిట్వీన్ :

పల్లెర్ల పద్మావతి - పిటీషనరు/D.H.R

మరియు

1. గోపు రాయపురెడ్డి (Died)
2. గోపు మరియమ్మ W/o. రాయపు రెడ్డి
3. గోపు రాజారెడ్డి S/o. రాయపు రెడ్డి
4. గోపు తేజరెడ్డి S/o. రాయపురెడ్డి

2 To 4 are అర్/ఓ. రెంటచింతల పోస్టు మండలం - రెస్పాండెంట్ / J.D.R

పై నెంబరు అమలు పిటీషను నందు 1వ J.D.R మరణించగా వారి స్థానాన్నే మిమ్మల్ని 2టు4 J.D.Rsగా చేర్పించమని పై నెంబరు పిటిషను దాఖలు చేయగా సదరు పిటిషను నందు మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనుటకు శ్రీకోర్టు వారు ది.27-02-2023న తేదికి వాయిదా వేసియున్నారు. సదరు వాయిదారోజు ఉదయం గం॥ 10.30ని॥ లకు మీరు స్వయంగా గాని వకీలు ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేని యెడల సదరు పిటిషను మీ పరోక్షం నందు తీర్మానించబడును.

వాయిదా తేది : 27-02-2023

కె.వి.నాగార్జున
పిటిషనరు/డి.హెచ్.ఆర్ తరపు,
న్యాయవాది
సెల్ : 9966109194

విశాలాంధ్ర

బాపట్ల జిల్లా

ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర - రేపల్లె : ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కారించాలని ఏ.పి.టి.ఎఫ్ నాయకులు బుధవారం పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఏ.పి.టి.ఎఫ్ సీనియర్ నాయకులు జొన్నలగడ్డ సుబ్బారావు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి పి.డి సోషలిజం మాట్లాడుతూ రాష్ట్ర సమితి పిలుపు మేరకు అన్ని మండల కేంద్రాలలో ఆందోళనలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల మేరకు సీపీఎస్ విధానం రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. 11వ వేతన సంఘం సవరణలోని అసంగతాలను తొలగించి బకాయిలను వెంటనే మంజూరు చేయాలని, 12వ వేతన సవరణ సంఘాన్ని నియమించాలని అన్నారు. పెండింగ్‌లో ఉన్న పీఎఫ్, ఏపీజీఎల్ఐ, జీఐఎస్ బకాయిలను వెంటనే మంజూరు చేయాలని కోరారు. పెండింగ్ డీఏలను మంజూరు చేయాలని, మున్సిపల్ ఉపాధ్యాయులకు పీఎఫ్ సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రాథమిక పాఠశాలలను ఉన్నత పాఠశాలలో విలీనం చేసే ప్రక్రియ నిలుపుదల చేయాలన్నారు. పని సర్దుబాటు పేరుతో జరుగుతున్న అక్రమ డెప్యుటేషన్‌లను రద్దు చేయాలని, ఉన్నత పాఠశాలలో బోధన,బోధనేతర సిబ్బందిని నియమించాలని, పదోన్నతులు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

పశువైద్య శిబిరాలు ఉపయోగించుకోవాలి

విశాలాంధ్ర - రేపల్లె : ఉచిత పశు వైద్య శిబిరాలను పశు పోషకులు ఉపయోగించుకోవాలని సర్పంచ్ వడ్డే సునీత తెలిపారు. మండలంలోని వడ్డెవారిపాలెం రైతు భరోసా కేంద్రం వద్ద ఏర్పాటు చేసిన ఉచిత మెగా పశు వైద్య శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వైద్యుల సలహా మేరకు పశువులకు వైద్య సేవలు అందించాలని కోరారు. ఈ శిబిరంలో మండల పశువైద్యాధికారి డాక్టర్ ప్రవీణ్ కుమార్, బొబ్బర్లంక పశువైద్యాధికారి డాక్టర్. పి.మీనాక్షి దేవి పశువులను పరీక్షించారు. అనారోగ్యంగా వున్నా పశువులను, ఎదకు రాని పశువులను, గర్భకోశా సంబంధిత వ్యాధులులతో ఇబ్బంది పడుతున్న పశువులని పరీక్షించి ఉచితంగా మందులు దూడలకు, గొర్రెలులకు నట్టల నివారణ మందులు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ పశుపోషకులు పాల్గొన్నారు.

కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలి

విశాలాంధ్ర - యద్దనపూడి : టీడీపీ బలోపేతానికి ప్రతి కార్యకర్త సమన్వయంతో పని చేయాలని పర్చూరు శాసనసభ్యులు ఏలూరి సాంబశివరావు అన్నారు. మండలంలోని అనంతవరం గ్రామంలో ఆయన పర్యటించారు ఈ సందర్భంగా పార్టీ నాయకులు కార్యకర్తలతో సమావేశం అయ్యారు. అనంతరం గ్రామానికి చెందిన మండవ సురేంద్రబాబు కుమార్తె మహాలక్ష్మి ఓణీల మహోత్సవానికి హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు గుదే తారక రామారావు, గుదే పాండురంగారావు, కొరటాల శీకృష్ణ, నిమ్మల సాంబశివరావు, పెరవల్లి వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి కరాటే పోటీలకు ఆహ్వానం

విశాలాంధ్ర - రేపల్లె : న్యూ ఆంధ్ర తైక్వాడో అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 26వ తేదీన ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఉమ్మడి గుంటూరు జిల్లా స్థాయి సబ్ జూనియర్ కరాటే పోటీలు నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ జిల్లా కార్యదర్శి జగన్మోహన్ రావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ ఏ పోటీలలో ప్రధమ స్థాయిలో గెలుపొందిన బాల, బాలికలకు మార్చి 10 నుండి విశాఖ జిల్లా యలమంచిలిలో జరుగు రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు.

రేపు మార్టూరు మార్కెట్‌కు సెలవు

విశాలాంధ్ర - మార్టూరు : ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ప్రసిద్ధిగాంచిన మార్టూరు కూరగాయల మార్కెట్ యార్డుకు 24వ తేదీన సెలవు ప్రకటిస్తున్నట్లు ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ షేక్ మహమ్మద్ బుడే తెలిపారు. శ్రీ విఘ్నేశ్వర కూరగాయల వర్తక సంఘ సభ్యుడు కమిషన్ వ్యాపారి మొగల్ అబ్దుల్లా(50) ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. 24న అబ్దుల్లా దశదినకర్మ జరుగుతున్న సందర్భంగా కూరగాయల మార్కెట్ యార్డులో వ్యాపార లావాదేవీలు క్రయవిక్రయాలు నిలిపివేసి సెలవు ప్రకటించామని రైతులు ఈ విషయం గమనించి శుక్రవారం కూరగాయలు తీసుకురావద్దని షేక్ మహమ్మద్ బుడే సూచించారు. అబ్దుల్లా కుటుంబానికి వర్తక సంఘం తరఫున రూ. 50 వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు.

బీసీల పక్షపాతి సీఎం జగన్మోహన్‌రెడ్డి

- ఎమ్మెల్యే కోన రఘుపతి

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : రాష్ట్రంలో సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి చేపడుతున్నటువంటి సంక్షేమ కార్యక్రమాలు, ఇచ్చిన మాటకు కట్టుబడి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు అత్యధిక ప్రాధాన్యతనిస్తూ అన్ని విభాగాలలో సీట్లను కేటాయించడం హర్షించదగిన విషయమని మాజీ డిప్యూటీ స్పీకర్ ,ఎమ్మెల్యే కోన రఘుపతి పేర్కొన్నారు. బుధవారం తన నివాసం నందు బీసీ సంఘాల నాయకుల ఆధ్వర్యంలో ముఖ్యమంత్రికి ప్రత్యేక అభినందనలు తెలుపుతూ శాసనసభ్యులు కోన రఘుపతిని పూలమాలతోనూ దుశ్శాలువతోను ఘనంగా సత్కరించారు. బీసీ సంఘ నాయకులు గవిని కృష్ణమూర్తి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రకటించిన నామినేటెడ్ పదవుల లోనూ, శాసనమండలి సభ్యులలోను బీసీలకు అగ్రభాగం కల్పించడం బీసీలపై ముఖ్యమంత్రికి ఉన్న అభి మానానికి బీసీ సంఘాలు అన్నిటి తరపున ధన్యవాదాలు తెలుపుతున్నా మన్నారు. ఎమ్మెల్యే కోన రఘుపతి మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఆలోచన సరళికి భవిష్యత్ తరాలలో రాష్ట్ర అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు అన్నిటిని బట్టి ప్రత్యేక అభినందనలు తెలియజేస్తున్నన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘ నాయకులు కాలేజ్ చైర్మన్ గొర్ల శ్రీనివాసరావు, వైసీపీ మండల పార్టీ అధ్యక్షులు కోకి వీర రాఘవరెడ్డి, వైఎస్ఆర్‌సిపి ఎస్‌సి సెల్ రాష్ట్ర నాయకులు వడ్డిముక్కల డేవిడ్, వైఎస్ఆర్సిపి యువజన సంఘ అధ్యక్షులు చింతల రాజశేఖర్, నర్సాయపాలెం ఎంపీటీసీ దేవరపల్లి రవి, గోపపురం వైసిపి నాయకులు పుట్ట సుబ్బారావు, జోగి రాజా ఉన్నారు.

విజయవాడ ధర్నా విజయవంతం చేయాలి



సీపీఐ రేపల్లె ఏరియా కార్యదర్శి బాలాజీ

విశాలాంధ్ర - చెరుకుపల్లి : జగనన్న కాలనీలో ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు మంజూరు చేయాలని, టిట్కో గృహాలను తక్షణమే లబ్ధిదారులకు పంపిణీ చేయాలని డిమాండ్ చేస్తూ మార్చి 2వ తేదీ విజయవాడలోని ధర్నా చౌక్ నందు సీపీఐ నిర్వహించ తలపెట్టిన ధర్నాలో లబ్ధిదారులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆ పార్టీ రేపల్లె ఏరియా కార్యదర్శి గొట్టుముక్కల బాలాజీ కోరారు. బుధవారం మండల కేంద్రమైన చెరుకుపల్లిలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జగనన్న కాలనీలో ఇల్లు నిర్మాణం వేగవంతంగా జరుగుతున్నాయని గొప్పగా ప్రకటనలు చేస్తున్నప్పటికీ వాస్తవ పరిస్థితులు అందుకు భిన్నంగా ఉన్నాయని అన్నారు. జగనన్న కాలనీలో ప్రభుత్వం ఇంటి నిర్మాణానికి రూ. 1.80లక్షలు ఇచ్చి ఇల్లు కట్టుకోవాలని లేకుంటే ఇంటి స్థలాన్ని వెనక్కి తీసుకుంటామంటూ లబ్ధిదారులను బెదిరింపులకు గురి చేస్తుందని ఆరోపించారు. అనేక కాలనీలో ఎలాంటి మౌలిక సదుపాయాలు లేవన్నారు. కనీసం నీటి వసతి కూడా లేదన్నారు. ప్రభుత్వం ఇంటి నిర్మాణానికి ఇస్తున్న సొమ్ము బేస్మెంట్‌కే సరిపోతుందన్నారు. ఈ నేపథ్యంలో లబ్ధిదారునికి ఇంటి నిర్మాణం కష్టతరంగా మారిందన్నారు. సీపీఐ రాష్ట్ర సమితి పిలుపుమేరకు విజయవాడలోని ధర్నా చౌక్ నందు నిర్వహించనున్న ధర్నాను లబ్ధిదారులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని బాలాజీ కోరారు.

ఉద్యోగుల ముఖ ఆధారిత హాజరు బాధ్యత డీడీవోలదే..

విశాలాంధ్ర - బాపట్ల : ప్రభుత్వ ఉద్యోగుల ఎ.పి.ఎఫ్.ఆర్.ఎస్. (ముఖ గుర్తింపు వ్యవస్థ) ఆధారిత హాజరు బాధ్యత డి.డి.ఓ.లదేనని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ డాక్టర్ కె.శ్రీనివాసులు తెలిపారు. ఏ.పి.ఎఫ్.ఆర్.ఎస్. అమలు తీరుపై అన్ని జిల్లాల కలెక్టర్లతో రాష్ట్ర ముఖ్య మంత్రి కార్యాలయం నుంచి సాధారణ పరిపాలన అధికారి ముత్యాలరాజు, సి.ఎఫ్.ఎమ్.ఎస్. అధికారి సునీల్ రెడ్డి బుధవారం వర్చువల్ విధానంలో సమావేశమయ్యారు. ప్రతి ఉద్యోగి ఏ.పి.ఎఫ్.ఆర్.ఎస్.లో రిజిస్ట్రేషన్ అయ్యేలా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఉద్యోగులంతా తప్పనిసరిగా ఎఫ్.ఆర్.ఎస్.లోనే హాజరు వేసేలా డి.డి.ఓ.లు బాధ్యత వహించాలన్నారు. జి.పి.ఎస్. ఆధారంగా ఉద్యోగుల ఎఫ్.ఆర్.ఎస్. నమోదు ఉంటుందన్నారు. విధులలో ఉండే ఉద్యోగులు ఓ.డి. కింద హాజరు వేస్తే జి.పి.ఎస్. ఆధారంగా సంబంధిత ఉద్యోగి హాజరును డి.డి.ఓ.లు ధృవీకరించాల్సి ఉందన్నారు. గ్రామ పంచాయతీలలో కొంతమంది ఉద్యోగుల పేర్లు కనిపించడం లేదని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ డాక్టర్ శ్రీనివాసులు ముత్యాలరాజు దృష్టికి తీసుకెళ్లారు. ఎఫ్.ఆర్.ఎస్.లో వారికి లొకేషన్ చూపడం లేదని, ఎదురవుతున్న సాంకేతిక సమస్యలను వివరించారు. అనంతరం వివిధ శాఖల జిల్లా అధికారులతో ఇన్చార్జి కలెక్టర్ ఎఫ్.ఆర్.ఎస్.పై సమీక్షించారు. ఏ.పి.ఎఫ్.ఆర్.ఎస్. కింద బాపట్ల జిల్లాలో 4,501 మంది ప్రభుత్వ ఉద్యోగులు హాజరు వేస్తున్నారని తెలిపారు. ప్రస్తుతం 75 శాతం ఏ.పి.ఎఫ్.ఆర్.ఎస్. నమోదు జరిగిందన్నారు. మిగిలిన ఉద్యోగులంతా విధిగా తమ ఐ.డి. నెంబర్లతో ఆన్ లైన్ హాజరు విధానంలోకి రావాలన్నారు. క్యాంపులు వెళ్లే అధికారులు, ఆన్ డ్యూటీలో ఇతర ప్రాంతాలలో విధులు నిర్వహించే అధికా రులు ఎఫ్.ఆర్.ఎస్. ద్వారా హాజరు వేయవచ్చన్నారు. ఇలాంటి వారి హాజరును జి.పి.ఎస్. ఆధారంగా పరిశీలిం చిన తదుపరి డి.డి.ఓ.లు ధృవీకరించాలని ఆయన సూచించారు. వ్యవసాయ శాఖలో 14 మంది ఉద్యోగులు ఇప్పటివరకు ఎఫ్.ఆర్.ఎస్.లో నమోదు కాకపోవడంపై ఆరాతీశారు. అలాంటి వారిపై క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి కె.లక్ష్మీశివజ్యోతి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

నాటుసారా క్రయవిక్రయాలకు పాల్పడితే ఉపేక్షించం: ఎస్పీ

విశాలాంధ్ర - బాపట్ల : నాటుసారా తయారీ, క్రయవిక్రయాలకు పాల్పడితే ఉపేక్షించమని ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు. ఎస్పీ ఆదేశాల మేరకు, అడిషనల్ ఎస్పీ పి.మహేష్ సూచనలతో 70 మంది పోలీసు సిబ్బందితో వెదుళ్ళపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని చిన్నబేతపూడి గ్రామంలో బుధవారం నాటుసారా తయారీ స్థావరాలను లక్ష్యంగా కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. సుమారు 500 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేశారు. నాటుసారా తయారు చేయడానికి ఉంచిన 10 కేజీల నల్లబెల్లం, 2 కేజీల సూపర్‌ను స్వాధీనం చేసుకున్నారు. నాటుసారా తయారీకి ఉపయోగించే సామాగ్రిని ధ్వంసం చేసి 2 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నాటుసారా సేవించడం వల్ల అనేక రకాలైన అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని కొన్ని సందర్భాల్లో మరణం కూడా సంభవించే అవకాశం ఉందన్నారు. ప్రజలు నాటుసారా జోలికి వెళ్లవద్దని విజ్ఞప్తి చేశారు. నాటుసారా తయారీ క్రయ,విక్రయాలకు పాల్పడుతున్న వారిపై పీడీ యాక్ట్ అమలు పరుస్తున్నామని, అవసరమైతే జిల్లా బహిష్కరణకు కూడా వెనుకాడబోమన్నారు. ప్రజలు నాటుసారా తయారీ, క్రయవిక్రయాలకు సంబంధించిన సమాచారం తెలిస్తే సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారికి గాని, ఎస్పీ బాపట్ల హెల్ప్ లైన్ నెంబర్ 8333813228 కు గాని సమాచారం అందించాలన్నారు.

ప్రభుత్వ పథకాలపై అవగాహన కలిగించాలి

విశాలాంధ్ర-పర్చూరు: ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కలిగించాలని ఎంపీపీ మేకా ఆనందకుమారి అధికారులకు సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఎంపీపీ మాట్లాడుతూ గ్రామాలలో సమస్యలపై అందించే అర్జీలను పరిష్కరించాలని తెలిపారు. ఎంపిడిఓ లక్ష్మీదేవి మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో నూతన పనుల మంజూరుకు అవకాశం లేదని, ఎన్నికల నియమావళిని గ్రామాల్లో అమలు చేయాలని తెలిపారు. గ్రామీణ నీటి సరఫరా ఏఈ బ్రహ్మయ్య మాట్లాడుతూ గ్రామాలలో నీటి ఎద్దడి నివారణకు చెరువులను సాగర్ నీటితో నింపాలని, తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వైసీపీ ఇన్‌చార్జి ఆమంచి కృష్ణమోహన్ డ్రైనేజీ వ్యవస్థపై దృష్టిసారించాలని తెలిపారు. వాటిపై నివేదిక తయారు చేస్తున్నామని తెలిపారు. ఎంఈఓ నాగేశ్వరరావు మాట్లాడుతూ విద్యా పథకాలు, నాడు-నేడు పథకంపై విశదీకరించారు. వ్యవసాయ అధికారి మోహనరెడ్డి మాట్లాడుతూ రైతులు పంటల నమోదు, ఈకేవైసీ చేయించుకోవాలని, లేనిచో రైతు భరోసా పథకం వర్తించదని తెలిపారు. ప్రజాప్రతినిధులు విద్యుత్ సమస్యలపై తెలపగా...పరిష్కరిస్తామని ఏఈ తెలిపారు. సమావేశం ప్రారంభానికి ముందు ఇటీవల మృతి చెందిన జడ్పీటీసీ కొల్లా గంగాభవానికి సంతాపం తెలిపారు. సమావేశంలో తహశీల్దార్ కె.నెహ్రూబాబు, కోఆప్షన్ సభ్యులు హాలీవుడ్ కాలేషావలి, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు, కార్యదర్శులు, అధికారులు పాల్గొన్నారు.

సమన్వయంతో అభివృద్ధికి కృషి చేయాలి: ఎంపీపీ

విశాలాంధ్ర - నిజాంపట్నం : మండలంలోని అధికారులు సమన్వయంతో మండల అభివృద్ధికి కృషి చేయాలని ఎంపీపీ మోపిదేవి విజయ నిర్మల, హరినాథ్ బాబు అన్నారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో విజయ నిర్మల, హరినాధ్ బాబు అధ్యక్షతన ఎంపీడీవో ఎన్.నాగలక్ష్మి ఆధ్వర్యంలో మండల సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ముందుగా వివిధ శాఖల అధికారులు వారి శాఖలకు సంబంధించిన అభివృద్ధి, ప్రభుత్వ పథకాల ప్రగతి నివేదికలను వివరించారు. ఈ సందర్భంగా సర్పంచులు, ఎంపీటీసీలు గ్రామాల్లోని పలు సమస్యలను ఎంపీపీకి విన్నవించుకోగా తక్షణమే ఆ సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. అధికారులు ప్రజా సమస్యలపై వెంటనే స్పందించి వాటిని పరిష్కరించాలని, ప్రజలను పదే పదే కార్యాలయాలు చుట్టూ త్రిప్పుకుంటూ ప్రజలను ఇబ్బందులు పెట్టవద్దన్నారు. గ్రామాలలోని ప్రజల సమస్యలను అధికారులు ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ పరిష్కరించాలన్నారు. సర్వసభ సమావేశంలో గుర్తించిన సమస్యలను సత్వరమే పరిష్కరించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఎంపీపీ ఆదేశించారు. ఈ సమావేశంలో జెడ్పీటీసీ సభ్యులు నర్రా సుబ్బయ్య, వైస్ ఎంపీపీలు సుబ్బారావు, ఉన్నవ వెంకటేశ్వరావు (చంటి), సచివాలయం కన్వీనర్ నాజర్ ఖాన్, మండల వివిధ శాఖల అధికారులు, ఎంపీటీసీలు, సర్పంచులు పాల్గొన్నారు.

గృహ సారధులు ప్రభుత్వ ప్రతిష్టతను పెంపొందించాలి

మంత్రి మేరుగ నాగార్జున

విశాలాంధ్ర - భట్టిప్రోలు : రాష్ట్ర ప్రభుత్వం అమలు జరుపుతున్న సంక్షేమ పథకాలను ప్రజల వద్దకు తీసుకువెళ్ళుతూ ప్రభుత్వ ప్రతిష్టతను మరింత పెంపొందించేలా గృహ సారధులు, సచివాలయ కన్వీనర్లు సైనికుల వలె పని చేయాలని రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ మేరుగ నాగార్జున పిలుపు నిచ్చారు. స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డు ఆవరణలో బుధవారం సాయంత్రం వలంటీర్లు, గృహ సారధులు, సచివాలయ కన్వీనర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "మా నమ్మకం నువ్వే జగన్" నినాదంతో మీకు కేటాయించిన ప్రతి ఇంటికి వెళ్ళి వైసిపి ప్రభుత్వంలో పొందిన లబ్దిని తెలియజేయాలన్నారు. అన్ని వర్గాల ప్రజల సంక్షేమం ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి మాత్రమే సాధ్యమౌతుందన్నారు. వలంటీర్ వ్యవస్థ ద్వారా ప్రతి ఒక్క కుటుంబానికి సంక్షేమ పథకాలను అందించడం జరిగిందని ప్రభుత్వానికి మద్దతును తెలిపేలా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. గృహ సారధులు, సచివాలయ కన్వీనర్లు క్రమం తప్పకుండా ఎప్పటికప్పుడు కార్యక్రమాలను పర్యవేక్షణ గావించి ప్రభుత్వ ప్రతిష్టతను మరింతగా పెంపొందించాలని మంత్రి నాగార్జున అన్నారు. నియోజక వర్గ పరిశీలకులు చిల్లపల్లి మోహనరావు, గ్రామ సర్పంచ్ దారా రవికిరణ్మయి, ఎంపిపి డి. లలితకుమారి, మండల పరిషత్ ఉపాధ్యక్షులు కౌతరపు పిచ్చయ్యశాస్త్రి, మల్లోలు ఉషారాణి, గ్రామ ఉపసర్పంచ్ బుర్లె రాంప్రసాద్, వైసిపి నాయకులు గోవర్ధనగిరి చినబుజ్జి, శేరు శ్రీనివాసరావు, మోర్ల శ్రీనివాసరావు, కౌతరపు పద్మావతి, నన్నెపాముల చంటి, తదితరులు పాల్గొన్నారు.

ఉగాది నాటికి ఇళ్ల నిర్మాణాలు నూరు శాతం పూర్తి చేయాలి

విశాలాంధ్ర - జె.పంగులూరు : ఉగాది నాటికి జగనన్న లేఔట్లలో సొంత స్థలాల్లో నిర్మిస్తున్న ఇళ్ల నిర్మాణం నూరుశాతం పూర్తి చేయాలని ఎంపీడీవో రమణమూర్తి అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో ఇళ్ల నిర్మాణంపై వెలుగు, హౌసింగ్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇళ్ల నిర్మాణం చేపడుతున్న ప్రతి లబ్ధిదారునికి వీఏఒలు, సీసీలు బ్యాంకు ద్వారా, గ్రూపుల ద్వారా రుణ సదుపాయం రూ. 35వేలు తప్పనిసరిగా ఇప్పించాలని తెలిపారు. లేఔట్లలో సొంతంగా ఇల్లు నిర్మించే స్తోమత లేని లబ్ధిదారులకు కాంట్రాక్టర్ ద్వారా ఇళ్ళని నిర్మించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. లబ్ధిదారునికి ఇచ్చిన రుణం రూ. 35 వేలు గ్రామ సచివాలయం ఇంజనీరింగ్ అసిస్టెంట్ అందజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమానికి హౌసింగ్ జేఈ కిషోర్, ఏపిఎం జ్యోతి ప్రసాద్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ అనంతలక్ష్మి, సీసీలు కామేశ్వరరావు, దాసు, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్‌కు ఘన నివాళి

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : భారతదేశంలో విద్య వికాస కేంద్రాలను స్థాపించిన నేత స్వాతంత్ర సమరయోధులు, మాజీ కేంద్ర విద్యాశాఖ మంత్రి స్వర్గీయ మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ 66వ వర్ధంతి సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రత్యేక నివాళులు అర్పించింది. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గంట అంజిబాబు నేతృత్వంలో ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ దేశీయ విద్యా వికాసంలో ఆజాద్ సేవలు మరువలేవన్నారు. విభజన అప్పుడు ఇండియన్ ఛాయిస్ అని పుస్తకమును రచించి ఎందరికో ఉత్సాహంగా నిలిచిన నాయకుడని గంట అంజి బాబు కొనియాడారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ సెల్ నాయకులు పటాన్ రాజేష్, పట్టణ పార్టీ అధ్యక్షులు ధోనిపూడి దేవరాజ్ ఉన్నారు.

నిర్దేశిత లక్ష్యాలను పూర్తి చేయండి

- డీఆర్డీఏ పీడీ అర్జున్‌రావు

విశాలాంధ్ర - బల్లికురవ : మండలంలోని అన్ని గ్రామాలలో జగనన్న కాలనీలలో గృహ నిర్మాణాలు సత్వరం పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని డిఆర్డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ అర్జున్ రావు సూచించారు.బుధవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన గ్రామ పంచాయతీ కార్యదర్శులు,హౌసింగ్ సిబ్బంది, వెల్ఫేర్ అసిస్టెంట్లు,ఇంజనీరింగ్ అసిస్టెంట్లు,లతో జరిగిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ మార్చి 10వ తేదీ లోపు నిర్దేశిత లక్ష్యాలను పూర్తి చేసే విధంగా అధికారులు ప్రత్యేక ప్రణాళిక రూపొందించుకోవాలి అన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న ఉగాది పండుగ రోజు ఐదు లక్షల గృహ ప్రవేశాల కార్యక్రమానికి మండలంలో 290 మంది లబ్దిదారులు గృహప్రవేశము చేసే విధంగా చర్యలు చేపట్టాలన్నారు.గృహ నిర్మాణాలు పూర్తిచేసినవారికి బిల్లుల చెల్లింపులో ఎలాంటి జాప్యం లేకుండా బిల్లులు చెల్లించాలనరు. వెల్ఫేర్ అసిస్టెంట్లు గృహ నిర్మాణాల లబ్ధిదారుతో మాట్లాడి వారికి అవగాహన కల్పించి గృహ నిర్మాణాలు వేగవంతం చేయాలన్నారు.ఈ సమావేశంలో ఎంపీడీవో సిహెచ్ కృష్ణ,ఈ ఓ ఆర్ డి సీతామహాలక్ష్మి, హౌసింగ్ డిఈ దాశరధి శర్మ,హౌసింగ్ ఏఈ దుర్గా రమేష్, ఏపిఎం సురేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

గ్రానైట్ క్వారీల ఏర్పాటుపై ప్రజాభిప్రాయ సేకరణ

విశాలాంధ్ర - బల్లికురవ : మండలంలోని కొనిదెన గ్రామపంచాయతీ పరిధిలో సర్వేనెంబర్ 934/16-3 నెంబర్లు 5.438 హెక్టార్లలో ఏర్పాటు చేయనున్న మెస్స్ ర్స్ మార్వెల్ రాక్స్ గ్రానైట్ క్వారీ,సర్వేనెంబర్ 934/7-3 నెంబర్లలో 3.796 హెక్టార్లలో ఏర్పాటు చేయనున్న బివిఎల్ రాక్స్ అండ్ మినరల్స్ గ్రానైట్ క్వారీలపై బుధవారం ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం నిర్వహించారు.పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి డి ఆర్ డి ఎ ప్రాజెక్ట్ డైరెక్టర్ అర్జున్ రావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానికంగా క్వారీ ఏర్పాటు విషయంలో గ్రామస్తులు తమ అభిప్రాయం వెల్లడించాలని కోరారు.క్వారి సమీపంలోని మల్లాయపాలెం గ్రామ సర్పంచ్ జూపల్లి రాఘవరావుతో పాటు చుట్టుపక్కల గ్రామస్తులు 30 మంది తమకు గ్రానైట్ క్వారీ ఏర్పాటుపై ఏ విధమైన అభ్యంతరం లేదన్నారు. గ్రామాల్లోని నిరుద్యోగ యువకులకు ఉపాధి కల్పించాలని,రహదారులతో పాటు గ్రామంలో మంచినీటి సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు.దీనికి సంబంధించి కంపెనీ యాజమాన్యం సానుకూలంగా స్పందించి గ్రామంలోని ప్రధాన రహదారుల వెంట మొక్కలు నాటడంతో పాటు వాహనాలు వెళ్లే సమయంలో వాయు కాలుష్యం వెలువడకుండా ఎప్పటికప్పుడు ట్యాంకర్ తో నీటి సరఫరా చేయడం జరుగుతుందన్నారు. పర్యావరణ శాఖ ఈ.ఈ నాగిరెడ్డి మాట్లాడుతూ తమ పరిధిలో ఎక్కడైనా పరిశ్రమలు ఏర్పాటు చేసే విషయంలో దీనికి సంబంధించి చుట్టుపక్కల గ్రామాలలోని ప్రజల నుండి ప్రజాభిప్రాయం సేకరిస్తామని,వారి నుండి ఏమైనా అభ్యంతరాలు వ్యక్తం అయితే ప్రభుత్వానికి నివేదిస్తామన్నారు. స్థానికంగా మెస్స్ ర్స్ మార్వెల్ రాక్స్ గ్రానైట్ క్వారీ,బివిఎల్ రాక్స్ అండ్ మినరల్స్ గ్రానైట్ క్వారీలు ఏర్పాటుపై పరిసర గ్రామ ప్రజలంతా సానుకూలంగా స్పందించటం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సీతారత్నం, సర్వేయర్ పూర్ణచంద్రరావు, వీఆర్వో రత్నం రాజు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

శాంతిభద్రతల పరిరక్షణలో సాయుధ బలగాల పాత్ర కీలం: ఎస్పీ

విశాలాంధ్ర - బాపట్ల : జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణలో సాయుధ బలగాల పాత్ర కీలకమని ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు. జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయ పెరేడ్ గ్రౌండ్‌లో జిల్లా సాయుధ పోలీసు బలగాలకు నిర్వహించిన "డీ మొబలైజేషన్" ముగింపు కార్యక్రమంలో ఎస్పీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పరేడ్ పరిశీలన వాహనంలో వెళ్లి పోలీసు బలగాల ప్లటూన్లను పరిశీలించారు పెరేడ్, బ్యాండ్‌ను చాలా చక్కగా ప్రదర్శించారని సిబ్బందిని ఎస్పీ అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సాయుధ బలగాలు విధులలో నైపుణ్యం పెంపొందించడానికి ప్రతి ఏడాది మొదలైజేషన్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రతి ఏడాది ఫిబ్రవరి 6నుండి 22 వరకు ప్రతి ప్లేటున్‌లో 40 మంది చొప్పున 8 ప్లేటున్ లతో "మొగలైజేషన్" నిర్వహించడం జరిగిందన్నారు. ఉద్యోగంలో చేరే ముందు శిక్షణలో నేర్చుకున్న తర్ఫీదు అంశాలను మరోసారి గుర్తు చేసుకుంటూ మరింత సమర్థవంతంగా తీర్చిదిద్దుకునేందుకు దోహదం చేస్తాయన్నారు. మొబలైజేషన్ కార్యక్రమంలో వృత్తి నైపుణ్యాల పెంపునకు ఇన్, అవుట్ డోర్ క్లాస్‌లు, సర్వీస్ రూల్స్, అత్యాధునిక ఆయుధాలను ఎలా ఉపయోగించే విధానం, ఫైరింగ్, డ్రిల్, మార్చ్ ఫాస్ట్, మాబ్ కంట్రోల్, వీఐపీ ఎస్కార్ట్స్, పీఎస్‌వో, బి.డి టీం, ప్రిజనర్స్ ఎస్కార్ట్, బందోబస్త్, మోటార్ వెహికల్ డ్యూటీల వంటి అంశాలపై ప్రత్యేక తరగతులు నిర్వహించడంతో సిబ్బంది తర్ఫీదు పొందారన్నారు. ఏ.ఆర్ సిబ్బంది సంక్షేమం కొరకు పలు చర్యలు తీసుకుంటున్నామన్నారు. బాపట్ల పట్టణంలో ఉన్న పోలీస్ సిబ్బంది, అధికారులకు తాగునీటి కోసం వాటర్ ప్లాంట్‌ను ఇటీవల ఏర్పాటు చేశామన్నారు. సిబ్బంది ఆరోగ్యానికి పెద్దపీట వేస్తూ అక్టోబర్ నెలలో మెగా మెడికల్ క్యాంపులు నిర్వహించి సుమారు 500 మంది వరకు పోలీస్ సిబ్బందితో పాటు కుటుంబ సభ్యులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించామన్నారు. సిబ్బంది సమస్యలు పరిష్కరించేందుకు ప్రతి నెల చివరి శుక్రవారం 'గ్రీవెన్స్ డే'గా నిర్వహిస్తున్నామన్నారు. సబ్సిడీతో కూడిన వస్తు సరుకులు పొందుటకు పోలీస్ వెల్ఫేర్ క్యాంటిన్‌ను, షాపింగ్ కాంప్లెక్స్‌ను రాబోయే రోజులలో ఏర్పాటు చేస్తామని తెలిపారు. పెరేడ్‌ను క్రమశిక్షణతో చక్కగా నిర్వహించిన పెరేడ్ కమాండర్ ఆర్ఐ ఎల్.మన్మధ రావును ఎస్పీ ప్రత్యే కంగా అభినందించారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ పి.మహేష్, ఏఆర్ డి.ఎస్.పి ఎం.డి.హెచ్ ప్రేమ్‌కుమార్, బాపట్ల డిఎస్పీ ఏ.శ్రీనివాసరావు, డి.ఎస్.బి ఇన్స్పెక్టర్ ఏ.శ్రీనివాస్, అడ్మిన్ ఆర్ఐ ఎల్. మన్మధ రావు, వెల్ఫేర్ ఆర్ఐ బి.శ్రీకాంత్ నాయక్, పట్టణ సీఐ పి.కృష్ణయ్య, ఆర్ఎస్సైలు ఉన్నారు.

పలు కార్యక్రమాలకు హాజరైన అద్దంకి ఎమ్మెల్యే

విశాలాంధ్ర - జె.పంగులూరు : పంగులూరు మండలం చిన మల్లవరం గ్రామంలోని తొండెపు రామాంజనేయులు, పద్మావతి దంపతుల కుమారుని వివాహం రెండు రోజుల క్రితం జరగగా బుధవారం అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం చినమల్లవరం మాజీ సర్పంచ్ గోవిందమ్మ భర్త సీనియర్ టీడీపీ నాయకుడు వెంకటేశ్వరరావు (కె.వి.ఆర్) రెండు రోజుల క్రితం గుండెపోటుతో మరణించగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. గ్రామంలోని ఉప్పలమర్తి రామారావు కొన్ని రోజుల క్రితం గుండె శస్త్ర చికిత్స చేయించుకొని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా పరామర్శించి ఆరోగ్యం వాకబు చేశారు. అనంతరం నార్నేవారిపాలెంలోనే రావిపాటి చినవెంకయ్య కిడ్నీ సమస్యతో కొన్ని రోజులుగా బాధపడుతుండగా వారిని పరామర్శించారు. ఆనంతరం అదే గ్రామంలోని గుంటుపల్లి సుబ్బాయమ్మ దశదిన కార్యక్రమానికి హాజరై ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం అధ్యక్షులు రావూరి రమేష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

విశాలాంధ్ర - పిట్టలవానిపాలెం : వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని చందోలు ఎస్ఐ రాజశేఖర్ తెలిపారు. మండల పరిధిలోని చందోలు పెట్రోలు బంకు వద్ద బుధవారం వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా సరైన పత్రాలు, లైసెన్స్ లేని వాహనదారులకు జరిమానా విధించారు. ఆయన మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి వాహనాలను నడపాలని చెప్పారు. డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్, వాహన రిజిస్ట్రేషన్ పత్రాలను తప్పనిసరిగా ఉండాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదన్నారు. చిన్న పిల్లలకు వాహనాలు ఇవ్వరాదన్నారు. నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. వాహనదారులు పెండింగ్ ఈ-చలనాలను వెంటనే చెల్లించాలని ఎస్ఐ సూచించారు.

అగ్ని ప్రమాద బాధితునికి సాయం

విశాలాంధ్ర - పిట్టలవానిపాలెం : మండలపరిధిలోని కొత్తపాలెం గ్రామంలో ప్రమాద వశాత్తు అగ్ని ప్రమాదంలో గుండుబోయిన వీరారెడ్డి నివసిస్తున్న పూరీలు దగ్ధమైన సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. విషయం తెలుసుకున్న బాపట్ల నియోజవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ వేగేశన నరేంద్ర వర్మ బుధవారం సంఘటన స్థలానికి చేరుకుని బాధితులను పరామర్శించి, తమ వంతు ఆర్థిక సాయం అందజేసి, కుటుంబానికి ధైర్యం చెప్పి అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఆయన వెంట మండల అధ్యక్షులు ఎండి. అఫ్జల్, కొత్తపాలెం గ్రామ కమిటీ అధ్యక్షులు గుండు బోయిన చిన్న స్వామి రెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు శంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బ్యాక్‌వార్డు కాదు రాష్ట్రానికి బ్యాక్‌బోన్ బీసీలు

విశాలాంధ్ర - చీరాల : రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ సంక్షేమం అభివృద్ధిని రెండు కళ్ళుగా జగనన్న పరిపాలన కొనసాగిస్తున్నాడని బీసీలంటే బ్యాక్ వార్డ్ క్లాస్ కాదని,రాష్ట్రానికి బ్యాక్ బోన్ గా పరిగణించి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి బీసీలకు సముచిత స్థానం కల్పిస్తున్నాడని చీరాల వైస్సార్సీపీ ఇంచార్జి కరణం వెంకటేష్ అన్నారు. బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కరణం వెంకటేష్ విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ ఇంచార్జి కరణం వెంకటేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో వందశాతం సంతృప్తితో ప్రజలు ఉన్నారని,పార్టీలో కానీ రాజ్యాంగ పదవులలో కానీ అత్యధికంగా బీసీ,ఎస్సి,ఎస్టీలకు అధిక ప్రాధాన్యత ఇచ్చారని,చిరాలలోనే ఎమ్మెల్సీ,దేవంగా కార్పొరేషన్ చైర్మన్,బీసీ కమిషన్ సభ్యులు,చీరాల మునిసిపల్ చైర్మన్ వంటి పదవులు ఇచ్చారని అన్నారు.కొన్ని పార్టీలు బీసీలకు అధిక ప్రాధాన్యత ఇస్తామని చెప్తారని,జగనన్న మాటలు కాకుండా చేతలలో రాజ్యాంగ పదవులు ఇచ్చి బీసీలను గౌరవిస్తున్నాడని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు,వైస్ చైర్మన్లు బొనిగల జైసన్ బాబు,సిఖాకొల్లి రామసుబ్బులు, పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ మల్లీ వైష్ణవి,కొలుకుల వెంకటేష్,మునిసిపల్ కౌన్సిలర్లు, వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

120 మంది చిన్నారులకు వైద్య పరీక్షలు

విశాలాంధ్ర - వేటపాలెం : చీరాల రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలలో భాగంగా వేటపాలెం మండలం రామాపురం గ్రామంలోని మండల ప్రజాపరిషత్ ప్రాథమిక పాఠశాలలోని 120 మంది బాల బాలికలకు ఉచిత దంత వైద్య శిబిరం డా.ప్రదీప్ పర్యవేక్షణలో జరిగింది. వ్యాధులు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి విద్యార్థులకు వివరించారు. రెండు పూటల ఆహారం బుజించిన తరువాత పళ్లను శుభ్రపరిచి, క్రమంతప్పకుండా నోటిలో నీరు పోసుకొని పుక్కిలించాలని వివరించి విద్యార్థులకు, ఉచితముగా బ్రష్ లు, పేస్టులు పంపిణీ చేశారు.

దేశభక్తుల విగ్రహాల ఏర్పాటుకు భూమి పూజ

విశాలాంధ్ర - భట్టిప్రోలు : దేశభక్తుల విగ్రహాల సాధన కమిటీ ఆధ్వర్యంలో రూ.5 లక్షల వ్యయంతో మండల కేంద్రమైన భట్టిప్రోలులో ఏర్పాటు చేయనున్న విగ్రహాలకు బుధవారం భూమి పూజ నిర్వహించారు. స్వామి వివేకానంద, సుభాష్ చంద్రబోస్, అల్లూరి సీతారామరాజు విగ్రహాలు ఏర్పాటుకు ప్రభుత్వ వైద్యశాల వద్ద సాధన కమిటి సభ్యులు మాజీ జడ్పిటిసి బందారు కుమారి - శ్రీనివాసరావు దంపతులు, గ్రామ సర్పంచ్ ద్వారా రవికిరణ్మయి - చెన్నయ్య దంపతులచే వేద బ్రాహ్మణులు వంగర చలమయ్య సిద్దాంతి శాస్త్రయుక్తంగా భూమి పూజ చేయించారు.